తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గర్షం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
ఆదివారం
24 నవంబర్2024
సంపుటి : 02
సంచిక : 162
పేజీలు : 12
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## జార్ఖండ్ మహారాష్ట్రలో అధికారం యధాతథం




- మహారాష్ట్రలో మహాయతి కూటమిదే అధికారం
- జార్ఖండ్ లో మళ్లీ సత్తా చాటిని హేమంత్ సొరెన్
- జార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు

తరంగాలు న్యూఢిల్లీ,
మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ

-మిగతా 3 లో



## తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదు

-మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై హరీశ్ రావు

హైదరాబాద్,
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై ఎక్స్ వేదికగా హరీశ్ రావు తొలిసారి స్పందించారు. తెలంగాణ ప్రజలు ముంబయి, షోలాపూర్, పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో

-మిగతా 3 లో




## ఒకే రోజున గ్రూప్-2, ఆర్ఆర్బీ పరీక్షలు

గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్

హైదరాబాద్,
తెలంగాణ గ్రూప్-2 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే గ్రూప్-2 సర్వీస్ పరీక్ష తేదీనే రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు పరీక్ష నిర్వహిస్తోంది. ఆర్ఆర్బీ జూనియర్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి డిసెంబర్ 16న పరీక్ష నిర్వహించనున్నారు.

-మిగతా 3 లో

## కొడంగల్ అభివృద్ధి నా బాధ్యత

- యువత, మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యం
- నా నియోజకవర్గ ప్రజలను ఇబ్బంది పెడతానా?
- కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం
- భూసేకరణ పరిహారం పెంపును పరిశీలిస్తాం
- వామపక్ష నేతలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సీఎంకు లెఫ్ట్ పార్టీల నేతల వినతి



తరంగాలు హైదరాబాద్
కొడంగల్‌లో ఏర్పాటు చేసేది ఫార్మాసిటీ కాదనీ, ఇండస్ట్రియల్ కారిడార్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం తన బాధ్యత అని అన్నారు. యువత, మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించడమే తన ఉద్దేశమని వివరించారు. సొంత నియోజకవర్గ ప్రజలను తానెందుకు ఇబ్బంది పెడతానని

-మిగతా 3 లో



## మోడీ నాయకత్వానికి అండగా మహారాష్ట్ర

ఎన్నికల ఫలితాలపై కిషన్ రెడ్డి

హైదరాబాద్,
ఏ ఎన్నిక జరిగినా బీజేపీదే విజయమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ నాయకత్వానికి అండగా నిలిచినందుకు మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మహావికాస్ అఘాడీ కూటమి విద్వేషాలు ప్రచారం చేశారని విమర్శించారు. ఎంవీఏ కూటమిని ప్రజలు నమ్మలేదన్నారు కిషన్ రెడ్డి. మహారాష్ట్ర ప్రజలు వారసత్వం చూడలేదన్నారు మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికి ఓట్లు, సీట్లు భారీగా ''

-మిగతా 3 లో




## వయనాడ్‌లో ప్రియాంక భారీ విజయం

- తొలిసారి లోక్‌సభలో అడుగుపెడుతున్న చెల్లి
- అన్న రాహుల్ మెజార్టీని దాటేసి రికార్డ్ మెజార్టీ
- రికార్డె మెజార్టీపై సిఎం రేవంత్ హర్షం

తరంగాలు వయనాడ్,
కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తొలి అడుగులోనే విజయఢంకా మోగించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో భారీ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ స్థానంలో తన సమీప అభ్యర్థిపై 3.94లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో అన్నా చెల్లెళ్లిద్దరూ లోక్‌సభ సభ్యులయ్యారు. తల్లి సోనియా ఇప్పటికే రాజ్యసభలో ఉన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక దాటేశారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3 లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ..

-మిగతా 3 లో

## రూ.18.27కోట్ల దీపావళి బోనస్



- సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్
- ఈ నెల 27న ఖాతాల్లో జమ
- సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడి

తరంగాలు హైదరాబాద్,
సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ రూ.18.27కోట్లు ఈ నెల 27న ఖాతాల్లో జమ చేస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడించారు. 2023-24

-మిగతా 3 లో

## జైల్లో ఉన్న రైతుల కుటుంబాలు భయపడొద్దు



- మీ వెనుక కేసీఆర్ ఉన్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- చర్లపల్లి జైలులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి పరామర్శ

తరంగాలు చర్లపల్లి
"మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డికి, చేయని తప్పునకు జైల్లో ఉన్న 30 మంది అమాయక రైతుల కుటుంబాలకు ఒకటే చెబుతున్నాం.. మీరు భయపడాల్సిన అవసరం లేదు. మీ వెనుక కేసీఆర్ ఉన్నారు. తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుంది" అని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం చర్లపల్లి జైలులో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పేద, గిరిజన, బలహీనవర్గాల రైతుల తరఫున పోరాటం

-మిగతా 3 లో

## జమ్ముూలో యాత్రికుల బస్సు బోల్తా..

### తొమ్మిది మందికి గాయాలు




జమ్ముూ,తరంగాలు

జమ్ముూలో రోడ్డు ప్రమాదం సంభవించింది. శనివారం నాడు జమ్ముూ కాశ్మీర్‌లోని కత్రాలో యాత్రికులతో వెళ్తున్న బస్సు బోల్తా పడడంతో తొమ్మిది మంది గాయపడ్డారు. శ్రీ మాతా వైష్ణోదేవి ఆలయం నుంచి యాత్రికులతో కత్రా నుంచి జమ్ముూ వెళ్తున్న బస్సు..కత్రాలోని దోమైల్ సమీపంలో బోల్తా పడింది. ఈ ఘటనలో తొమ్మిది మందికి తీవ్రగాయాలయ్యాయి.స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని.. క్షతగాత్రులను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

### -ఏపీ, తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు



అమరావతి,తరంగాలు

దక్షిణ అండమాన్ సమీపంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. రెండు రోజుల్లో అది వాయుగుండంగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. నేటి నుంచి ఏపీ, తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. రాయలసీమలో భారీ వర్షాలు కురవొచ్చని తెలిపింది. ఈ అల్పపీడనం తుఫాన్‌గా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తర్వాత తీవ్ర వాయుగుండంగా బలహీనపడి, 27 నాటికి తమిళనాడు లేదా ఏపీలో తీరం దాటుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక.. అల్పపీడనం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప, నంద్యాల, పశ్చిమ గోదావరి, పల్నాడు, కోనసీమ, అల్లూరి సీతారామరాజు , ఏలూరు జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడనున్నాయి. ఇక తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. హైదరాబాద్‌లో రాత్రి పూట చలి మరింతగా పెరగనుంది. అయితే, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. పశ్చిమ-వాయువ్య దిశగా పయనిస్తూ దక్షిణ బంగాళాఖాతంలోని నవంబర్ 25న వాయుగుండం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.. వాయువ్య దిశగా కదులుతూ తదుపరి 2 రోజుల్లో తమిళనాడు-శ్రీలంక తీరాలు వైపు వెళ్లే అవకాశం ఉందని పేర్కొంది.. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్, రాయలసీమలో ఈరోజు, రేపు, ఎల్లుండి తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనావేసింది..

## మహాయుతి కూటమి'కి నరేంద్ర మోదీ అభినందనలు



న్యూఢిల్లీ, తరంగాలు

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన 'మహాయుతి కూటమి'కి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఇది అభివృద్ధికి, సుపరిపాలనకు ప్రజలు అందించిన విజయమని అభివర్ణించారు. ఐక్యంగా మరిన్న విజయతీరాలను సాధించాలని అభిలషించారు. 'ఇది అభివృద్ధి విజయం. సుపరిపాలన సాధించిన గెలుపు. సమష్టిగా ఉంటే మనం మరింత ఎత్తుకు ఎదుగుతాం. ఎన్డీయేకు ఇంత చారిత్రిక విజయం అందించిన మహారాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా యువతకు, మహిళలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మహారాష్ట్ర ప్రగతికి అహరహం పాటుపడతామని ప్రజలకు బీజేపీ కూటమి హామీ ఇస్తోంది. జై మహారాష్ట్ర' అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ముమ్మరంగా కొనసాగుతోన్నకులగణన సర్వే

### -జనగాం, ములుగు జిల్లాలలో వంద శాతం సర్వే పూర్తి



హైదరాబాద్,తరంగాలు

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా చేపట్టిన కులగణన రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతోంది.. ఈ కులగణన సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ వివరాలను సేకరిస్తున్నారు. ఈ సమగ్ర ఇంటింటి సర్వేలో మొత్తం 1,16,41,017 నివాసాలు గుర్తించగా, నిన్నటి వరకు 1,01,40,767 నివాసాలలో సర్వే పూర్తి చేసి 87.1 శాతం సాధించింది. జనగాం, ములుగు జిల్లాలలో ఇప్పటికే వంద శాతం సర్వే పూర్తయింది. మెదక్, నల్గొండ జిల్లాలో 99.9 శాతంతో పూర్తి కావొస్తుంది. మిగతా 23 జిల్లాలలో జోగుళాంబ గద్వాల్, జగిత్యాల, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, ఖమ్మం, నారాయణపేట, మహబూబాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వనపర్తి, సూర్యాపేట, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూల్, నిర్మల్, వరంగల్, సిద్దిపేట 90 శాతం పైగా సర్వే పూర్తయింది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హన్మకొండ జిల్లాలో కూడా 80 శాతానికి పైగా సర్వే పూర్తయింది. అదేవిధంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 75.1 శాతం సర్వే పూర్తయింది. ఇక గ్రేటర్ హైదరాబాద్ (జిహెచ్ఎంసీ) పరిధిలో కూడా సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. జిహెచ్ఎంసీ పరిధిలో 25,05,517 నివాసాలు సర్వే చేయాల్సి ఉండగా నేటివరకు 16,37,563 నివాసాలు సర్వే పూర్తిచేశారు.. ఇప్పటివరకు 65.4 శాతం పూర్తియినట్లు అధికారులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వేలో మొదటినుంచి ఎన్నో అనుమానాలు విమర్శలు ఉన్నా.. ఈ కార్యక్రమం సజావుగా సాగుతోంది. అయితే.. కొన్ని చోట్ల ప్రభుత్వ ఉద్యోగులు కాకుండా ప్రైవేటు వ్యక్తులు కుటుంబాల వివరాలు సేకరిస్తున్నారని దీనివల్ల ప్రజల సమాచారంపై భద్రత ఎక్కడుందని ప్రచారం సాగింది. మరికొన్ని చోట్ల సమగ్ర కుటుంబ సర్వేకి సంబంధించిన పత్రాలు రోడ్డుమీద పడేసిన సంఘటనలు.. మరోచోట ఎన్యుమరేటర్లు ఫిల్ చేసిన అప్లికేషన్స్ రోడ్డు మీద పడిసిన ఘటనలు, దానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టాయి.. ఏదిఏమైనప్పటికీ ప్రభుత్వం అనుకున్నట్టు ఈనెలాఖరులోపు సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేసే దిశగా ప్రభుత్వం ఓ ప్రణాళికతో ముందుకు సాగుతోంది..

# అత్యంత ధనవంతుడిగా ఎలాన్ మస్క్

### 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో రికార్డు




న్యూఢిల్లీ,తరంగాలు

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద పెరిగింది. 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో అత్యంత ధనవంతుడిగా రికార్డులకెక్కారు. టెస్లా షేర్ల పెరుగుదల నేపథ్యంలో ఆయన ఆదాయం మరింత పెరిగింది. ఫోర్బ్స్ ప్రకారం.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆయన విజయంతో మస్క్ షేర్లు పుంజుకున్నాయి. యూఎస్ ఎన్నికల తర్వాత టెస్లా షేర్లు ఏకంగా 40శాతం వరకు పెరిగాయి. కంపెనీ స్టాక్స్ శుకవారం 3.8శాతం లాభంతో 352.56 డాలర్ల వద్ద ముగిసింది. గత మూడేళ్లలో ఇంత స్థాయికి పెరగడం ఇదే తొలిసారి. స్టాక్స్ పెరుగుదల నేపథ్యంలో మస్క్ సంపద 7 బిలియన్లు పెరుగుదల నమోదైంది. కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌తో ఎలాన్ మస్క్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు మద్దతుగా ఎలాన్ మస్క్ ప్రచారం నిర్వహించారు. ఆయనకు 100 మిలియన్ డాలర్స్‌ని విరాళంగా అందించారు. అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక ట్రంప్.. మస్క్‌ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ చీఫ్‌గా నియమించారు. భారతీయ వ్యాపారవేత్త వివేక్ రామస్వామితో కలిసి ఈ హోదాలో పని చేయనున్నారు. ప్రస్తుతం ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో 235.3 బిలియన్లతో ఒరాకిల్ చైర్మన్ లారీ ఎల్లిసన్ రెండోస్థానంలో ఉన్నారు. ఎల్లిసన్ కంటే 80 బిలియన్ల సంపదతో కుబేరుల జాబితాలో మస్క్ నెంబర్ వన్‌గా నిలిచారు. మస్క్ సంపదలో ఎక్కువ సంపద టెస్లా నుంచే వస్తున్నది. అయితే, చారిత్రాత్మకంగా ఆదాయం పెరిగినా.. టెస్లా షేర్లు 2021 చివరి మాసం తర్వాత ఆల్‌టైమ్ హై నుంచి 14శాతం వరకు తగ్గాయి.

# హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ జోరు

### అక్టోబర్ లో 20 శాతం పెరిగిన రిజిస్ట్రేషన్లు



హైదరాబాద్,తరంగాలు

హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుంది. గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. అక్టోబర్‌లో హైదరాబాద్ లో స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు 20 శాతం పెరిగాయని, రియల్ ఎస్టేట్ మార్కెట్ కార్యకలాపాలలో చెప్పుకోదగ్గ పెరుగుదలను కనిపించిందని ఈ సంస్థ సర్వే రిపోర్టు తెలిపింది. అక్టోబర్ నెలలో మొత్తం 5,985 రెసిడెన్షియల్ యూనిట్లు విక్రయించారు. రూ. 3,617 కోట్ల గృహాల అమ్మకాలు జరిగాయని సర్వే తెలిపింది. హైదరాబాద్ నగరంలో నివాస ప్రాపర్టీ లావాదేవీలలో ఏడాదికి 14 శాతం పెరుగుదల నమోదు అవుతున్నట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టు, సెప్టెంబరులో రియల్ ఎస్టేట్ అమ్మకాలు క్షీణించాయని, అయితే అక్టోబర్ బలమైన రికవరీ సాధించినట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టులో 27 శాతం, సెప్టెంబరులో 24 శాతం రియల్ ఎస్టేట్ విక్రయాలు క్షీణించాయి. అక్టోబర్‌లో 20 శాతం స్థిరాస్తి మార్కెట్ పుంజుకున్నట్లు సర్వేలో స్పష్టమైంది. అక్టోబర్ నెలలో రంగారెడ్డి 43 శాతం, మేడ్చల్-మల్కాజిగిరి 41 శాతం, హైదరాబాద్ 16 శాతం ఆస్తి రిజిస్ట్రేషన్లు జరిగాయని నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఇండ్ల విక్రయాలు బలంగా ఉన్నాయి. 59 శాతం గృహాలు రూ. 50 లక్షల కంటే తక్కువ ధరకు విక్రయించారు. అలాగే ప్రీమియం ఇళ్ల కొనుగోలుపై వినియోగదారుల ఆసక్తి పెరుగుతున్నట్లు నివేదిక పేర్కొంది. అలాగే రూ. 1 కోటి కంటే ఎక్కువ ధర ఉన్న ఆస్తుల విక్రయాలు గత ఏడాదితో పోలిస్తే 36 శాతం పెరిగాయి. దీంతో పాటు పెద్ద ఇళ్లకు అంటే 2 వేల చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణం ఇండ్లకు డిమాండ్ పెరిగిందని ఈ సంస్థ తెలిపింది. వీటి రిజిస్ట్రేషన్లలో 12 శాతం పెరిగిందని పేర్కొంది. ఇది గత సంవత్సరంలో 11 శాతంగా ఉందని వెల్లడించింది.

హైదరాబాద్‌లో రెసిడెన్సియల్ ప్రాపర్టీల సగటు ధర కూడా అక్టోబర్‌లో 7 శాతం పెరిగింది. సంగారెడ్డిలో 13 శాతం పెరుగుదలలో నమోదైంది. ఆగస్టు నెలలో హైదరాబాద్ లో 6439 ఇళ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీటి విలువ రూ.4043 కోట్లు. గతేడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్లు 17 శాతం పెరిగాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు 8 నెలల్లో 54,483 ఇండ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయని నైట్ ఫ్రాంక్ నివేదిక పేర్కొంది. తాజా లెక్కలతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరు తగ్గలేదని అర్థమవుతోంది గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ నగర స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని ప్రముఖ స్థిరాస్తి కన్సల్టెన్సీ అన్ రాక్ ప్రకటించింది. 2023 - 2024 ప్రథమార్థంతో పోల్చితే 2024 - 25 మొదటి ఆరు నెలల్లో ఇళ్ల ధరలు 37 శాతం పెరిగాయని అన్ రాక్ విశ్లేషించింది.

# ధరల నియంత్రణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం.

-సామాన్యులకు దక్కని ఊరట

-సామాన్యులకు గుదిబండగా మారిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానం



**నర్సింహులపేట నవంబర్ 23, తరంగాలు**

నర్సింహుల పేట మండల కేంద్రంలో రాష్ట్రవ్యాప్తంగా కార్మిక కర్షక జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపులో భాగంగా నర్సింహులపేట కార్మిక కర్షక జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం తాసిల్దార్ నాగరాజు కు మెమోరాండం ఇచ్చారు అనంతరం సిఐటియు జిల్లా నాయకులు గునిగంటి మోహన్ మాట్లాడుతూ అటు దేశంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానంలో అవలంబిస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక రైతు ప్రజావ్యతిరేక బడ్జెట్ను సవరించాలన్నారు నాలుగు లేబర్ కోడ్ బిల్లులను విద్యుత్ సవరణ 2022 బిల్లును రద్దు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు గుణిగంటి మోహన రైతు సంఘం మండల అధ్యక్షుడు సోమిరెడ్డి రైతు సంఘం మండల కార్యదర్శి బానోతు సర్వన్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మందుల యాకూబ్ బండ పెల్లి వెంకటేశ్వర్లు పల్లెల పాపారావు తదితరులు పాల్గొన్నారు

# మార్కుక్ పాండురంగ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

-నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, నవంబరు 23(తరంగాలు) :**

సిద్ధిపేట జిల్లా మార్కుక్ మండలం శ్రీ భావనంద పాండురంగ ఆశ్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాండురంగ ఆశ్రమంలోని రుక్మిణి శ్రీ కృష్ణ భగవానులను దర్శించుకొని నిర్వహించిన కళ్యాణంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళ్యాణమూర్తులకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత పట్టువస్త్రాలు,బియ్యం సమర్పించారు. అనంతరం ఆశ్రమం మొత్తం కలయ తిరిగి ఆశ్రమ చరిత్ర విశిష్టతను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక మైన భోజనాన్ని ప్రసాదంగా స్వీకరించారు.

## బీసీ సంక్షేమ శాఖ నూతన ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ ని కలిసి అభినందనలు తెలిపిన బీసీ నేత లింగంగౌడ్..



**మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 23(తరంగాలు):**

బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా నూతనంగా నియమితులైన శ్రీధర్ ని సచివాలయంలో కలిసి అభినందనలు తెలియజేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ వసతి గృహాలలో స్కావెంజర్ల సిబ్బంది సంఖ్యను విద్యార్థులకు అనుగుణంగా పెంచాలని ఉన్న ఒక్కరిద్దరితో అన్ని పనులు చేయాలంటే ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని భోజనం వండేది వారే మరియు బాత్రూంలు శుభ్రం చేసేది వారే అవుతున్నారని, విద్యార్థుల సంఖ్య వంద మంది ఉంటే అందులో పని చేసే సిబ్బంది ఇద్దరు ముగ్గురే ఉంటున్నారని అన్ని పనులు వారే చేయడం చాలా భారంగా ఉంటుందన్నారు.మెస్ బిల్లులు జూలై నుంచి పెండింగ్లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని జాజుల కోరారు.

# 26న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**కేసముద్రం, నవంబర్ 23, (తరంగాలు)**



రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని,కార్మిక చట్టాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న దేశవ్యాప్త నిరసన ఆందోళన భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ధర్నాను జయప్రదం చేయాలని వామపక్ష రైతు,కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ లోని రైతు విశ్రాంతి భవనంలో కార్మిక,రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు ఉరి తాళ్లు బిగించే విధంగా,రైతును తన భూమిలో తానే కూలిగా మారే విధంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం నల్ల చట్టాలను తయారు చేసిందని,ఈ చట్టాల వెంటనే రద్దు చేయాలని దేశవ్యాప్తంగా రైతులు ఆందోళనలో నిర్వహించడంతోపాటు,దేశ రాజధాని సరిహద్దుల్లో లక్షలాదిమంది రైతులు విరోచితంగా పోరాటం చేయడం జరిగిందన్నారు.ఆ సందర్భంగా అనేక కుట్ర కేసులు దాడులను బిజెపి ప్రభుత్వం చేయించిన కూడా అదరకుండా, బెదరకుండా రైతులు అక్కడే ఉండి సమరశీల ఉద్యమాలు నిర్వహించడం వలన కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో రద్దు చేస్తామని మాట ఇచ్చిందని కానీ నేటికీ రద్దు చేయకపోవడం దుర్మార్గమన్నారు.అనేక సంవత్సరాలు కార్మికుల పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సంస్కరణల పేరుతో పెట్టుబడిదారులకు,బహుళ జాతి సంస్థలకు అనుకూలంగా ఉండే విధంగా కార్మిక చట్టాలను సవరిస్తుందని,44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించడం వలన కార్మికులు శ్రమ దోపిడి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎనిమిది గంటల పని దినం నుంచి 12 గంటల పని దినంగా మార్చిందన్నారు. కింద ప్రభుత్వం అందిస్తున్న ప్రజా,రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 26న జరిగే నిరసన ధర్నాను జయప్రదం చేయుటకై అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు,కార్మిక సంఘాల నాయకులు మేక వీరన్న, ఆవుల కట్టయ్య, బట్టు నాగేశ్వరరావు, రేషపల్లి నవీన్, చొప్పరి శేఖర్, కంచ వెంకన్న, శివారపు శ్రీధర్, కన్మంత రెడ్డి భాస్కర్ రెడ్డి, గోడిశాల వెంకన్న, నీరుటి జలంధర్, మంద భాస్కర్, జల్లె జయరాజ్, బొమ్మన బోయిన ఎల్లయ్య, వేల్పుల వెంకన్న, ఆంగోత్ మంగీలాల్, వడ్డబోయిన లక్ష్మీనరసయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుడి కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మి గౌడ్ పరామర్శ





-కల్లుగీత కార్మిక కుటుంబాలకు సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం

-కేజీ కేఎస్ రాష్ట్ర సభ్యులు కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పలయ్య

-అనంతరం ఉపేంద్ర కుటుంబానికి 75 కేజీల బియ్యం,నెలసరి నిత్యావసర వస్తువులు అందజేత

**కేసముద్రం,నవంబర్ 23, (తరంగాలు)**

కేసముద్రం మండలం అర్పణ పల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు కందాల వెంకటయ్య భార్య కందాల ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఉపేంద్ర భర్త వెంకటయ్య, కుమారులు రమేష్, శ్రీకాంత్ కుమార్తెలు సుభద్ర ,సుగుణ రజితలను గోపా డివిజన్ అధ్యక్షులు, సమ్మె గౌడ్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించారు.ఉపేంద్ర చిత్రపటానికి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.అనంతరం వారి కుటుంబానికి 75 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా కేజీ కేఎస్ రాష్ట్ర సభ్యులు ,కేసముద్రం మండల కేజీ కేఎస్ అధ్యక్షులు ఉప్పలయ్య మాట్లాడుతూ ఏ గ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే, విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం,ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని,ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,మోడం రాజు,గంధసిరి బుచ్చి రాములు,మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న,సారయ్య, వెంకటమల్లు ,వెంకన్న, సాంబయ్య, శ్రీను, వెంకటాద్రి, యాదగిరి, వెంకన్న ,ప్రభాకర్, సుధాకర్, విజేందర్ ,అశోక్, హరీష్ ,ఎస్కే జానీ ,ఎస్ కే సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చెయ్యాలి

-ప్రైవేట్. కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలి

**కేసముద్రం, నవంబర్ 23, (తరంగాలు)**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేస్తూ పేదలకు సరైన వైద్యాన్ని సకాలంలో అందించాలని ప్రగతి శీల యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి కంధాల రంగయ్య అన్నారు.కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సర్వే చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి వై ఎల్‌బి పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాస్పిటల్స్ సర్వే చేస్తున్నామని ఆయన అన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజు దోపిడీని అరికట్టాలని,ప్రభుత్వ హాస్పిటల్స్ ని బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు.ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అంధక పోవటం తో ప్రజలు తప్పని పరిస్థితి లో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారనీ,దీనిని ఆసరా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టం రాజ్యం గా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారనీ ఆరోపించారు.టెస్ట్ ల పేరుతో, మందుల పేరు తో లక్షల రూపాయ బిల్లులు వేస్తున్నారని అలాగే హెల్త్ ఇన్సూరెన్స్ అవకాతవకలు జరుగుతున్నాయాని దీని పై ప్రభుత్వ విచారణ జరిపించాలని అన్నారు.డయాగ్నిక్ సెంటర్ ల పై ప్రభుత్వ నియంత్రనా ఉండాల అని కోరారు.పరీక్షల పేరుతో విచ్చలవిడిగా డబ్బులు వసూళ్లను నియంత్రించాలని డిమాండ్ చేశారు.పి వై ల్ రాష్ట్ర కమిటీ లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 15 నుండి 30 వరకు సర్వే చెయనున్నామని అన్నారు.అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఖాళీ గా ఉన్న డాక్టర్స్,నర్సులు,ల్యాబ్ టెక్నిషన్ పోస్టు భర్తీ చెయ్యాలని,అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు. జిల్లా హాస్పిటల్స్ లో ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషలిటీ వైద్య సేవలు అందంచాలని, ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రయివేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీ ని అరికట్టెందుకు పీవైల్. పిఓ డబ్ల్యూ రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఉద్యమం నిర్వహితున్నామన్నారు. దీని లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో పి వై ఎల్ జిల్లా నాయకులు జంపాల రాంప్రసాద్,పెరమాల జానకి రాములు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి పైండ్ల యాకయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .అనంతరం అంబేద్కర్ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper


# ప్రభుత్వ పాఠశాల దారికి భూ వితరణ

**-దాత మల్లేశంను సన్మానించిన ప్రత్యేక అధికారి విజయ సాగర్**



**వర్ధన్నపేట ప్రతినిధి ,నవంబర్23(తరంగాలు):** విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే దారి లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో పాఠశాలకు వెళ్లేందుకు భూమిని విరాళంగా ఇచ్చారు.వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు దారి లేకపోవడంతో కట్ర్యాల- కొత్తపెల్లి రహదారి నుండి పాఠశాలకు కట్ర్యాల గ్రామానికే చెందిన నాంపల్లి మల్లేశం తన సొంత భూమి నుండి వారి తల్లిదండ్రులైన వెంకటమ్మ, వీరమల్లు జ్ఞాపకార్థం వారి పేర్ల మీద దారికి భూమిని దానం చేశారు.ఈ సందర్భంగా శనివారం కట్ర్యాల గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బుస్స శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో గ్రామస్తుల సమక్షంలో గ్రామ ప్రత్యేక అధికారి,వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్, వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య లు భూమి దాత అయిన నాంపల్లి మల్లేశంను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి విజయసాగర్ మాట్లాడుతూ మేము గ్రామ ప్రత్యేక అధికారిగా గ్రామాన్ని సందర్శించినప్పుడు పాఠశాలకు దారి లేదనే విషయం తెలుసుకొని నాంపల్లి మల్లేశంను సంప్రదించి పాఠశాలకు దారి ఇవ్వవలసిందిగా కోరినట్లు తెలిపారు.వెంటనే స్పందించి తన తల్లిదండ్రుల పేరు మీద దారి ఇస్తానని ముందుకు వచ్చి భూమి దానం చేయడం చాలా సంతోషకరమని అన్నారు.గతంలో కూడా గ్రామ అభివృద్ధి పనులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించిన వారిని అభినందిస్తూ ఇంకా కూడా గ్రామ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తోడ్పాటును అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కట్ట వెంకటయ్య,గ్రామ కాంగ్రెస్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి,నాంపల్లి రవీందర్, బండారి సతీష్,ఎండి అక్బర్,దొమ్మటి రాము,ముత్యాల కొమ్మాలు,మహిళా నాయకురాలు తీగల సునీత, బీఆర్ఎస్ నాయకులు తీగల సమ్మయ్య, బైరి కుమారస్వామి, అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో బీజేపీ గెలుపు మోడీ చేస్తున్న అభివృద్ధికి నిదర్శనం..





**-బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ..**

**నర్సంపేట ఆర్సి నవంబర్ 23 (తరంగాలు):** మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ గెలుపు మోడీ చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు.శనివారం వెలువడిన మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ మరోసారి గెలిచి అధికారంలోకి వచ్చిన సందర్భంగా నర్సంపేట వరంగల్ రోడ్డు చౌరస్తాలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి,స్వీట్లు పంపిణీ చేసి బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ దేశాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రదేశాలకు దీటుగా మన భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. ఈ రోజున ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని, ప్రపంచంలోనే గొప్ప నాయకుడు భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ అని తెలిపారు. అదే ఉత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో,నర్సంపేట నియోజకవర్గంలో కూడా జరగబోయే అన్ని ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ప్రజలు ఓటు వేసి భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకువస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం ఆంజనేయులు, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు బాణోత్ వీరన్న, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శులు జల్లి మధు . పాపయ్య, నూతనకంటి శ్రీనివాస్, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్ గౌడ్. మహిళా మోర్చా జిల్లా నాయకురాలు సూత్రపు సరిత, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, మాజీ వార్డ్ మెంబర్ పొదిళ్ల రామచందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, ఖానాపురం మండల నాయకులు రాదారపు అశోక్, జిల్లా యువ మోర్చా నాయకులు ఎర్ర రాజ, పల్లంకొండ శ్రీను, యువ మోర్చా నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో ఘనంగా మాలల ఆత్మీయ సమ్మేళనం



**హైదరాబాద్ తరంగాలు**
హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో డిశంబర్ ఒకటిన జరిగే మాలల సింహ గర్జన సభకు సన్నాహకంగా సమావేశం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాలల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా చైర్మన్ లకుమల్ల మధుబాబు అధ్యక్షతన జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఎమ్మెల్యే జి.వినోద్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే. ఆర్.నాగరాజు అతిథులుగా వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ జి. చెన్నయ్య, కో చైర్మన్లు తాళ్ళపల్లి రవి, మేక వెంకన్న, బూర్గుల వెంకటేశ్వర్లు, చెరుకు రాంచందర్, డా. మంచాల, లింగస్వామి, గోపోజు రమేష్, మాలమహానాడు సెక్రటరీ జనరల్ బొల్లమల్ల నర్సింగ్ రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ డిసెంబర్ 1న హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న మాలల సింహగర్జన బహిరంగ సభ ఎవరికీ వ్యతిరేకం కాదని, మాలల అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం మాలలను ఐక్యం చేయడం కోసం ఈ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 30 లక్షల మంది మాలలు ఈ సభకు తరలివచ్చి హైదరాబాద్ నగరాన్ని నీలిమయంగా మార్చాలన్నారు. మాలలపై దుష్ప్రచారం చేయడం తగదని సుప్రీం కోర్టు మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటించి వర్గీకరణ చేస్తే మాలలు అడ్డుకోరని మాలలు అడ్డుకుంటే వర్గీకరణ ఆగేది కాదని, ఆర్ఎస్ఎస్ కుట్ర చేసి ఉద్దేశ్యపూర్వకంగా మాలలపై కొంతమంది మాదిగ నాయకులతో విషం కక్కిస్తుందని అన్నారు.అంతకుముందు డాక్టర్ అంబేడ్కర్ విగ్రహం నుంచి జరిగిన బైక్ ర్యాలీ లో ఓపెన్ టాప్ జీప్ లో శాసన సభ్యులు జి వినోద్, కె ఆర్ నాగరాజు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి చెన్నయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్ లు మంత్రి నర్సింహయ్య, చెన్నకేశవులు, నాను, గాజుల పున్నమ్మ, నాయకులు జిల్లా కోచైర్మన్లు చింతపల్లి బాలకృష్ణ, అద్దంకి రవీందర్, సంద యాదగిరి, నామచక్రవర్తి, అంగా రాజు, స్వర్ణలత, పేయ్యాల గీత, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్నమల్ల మల్ల అనిల్ పాల్గొన్నారు.

# వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఆంటీబయాటిక్స్ ను వాడరాదు



**ఆలేరు ఆర్సీ, నవంబరు 23(తరంగాలు) :** అర్హత ఉన్న వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ప్రజలు యాంటీబయాటిక్స్ ను వాడరాదని జిల్లా ఆరోగ్య వైద్యాధికారి ఎం మనోహర్ తెలిపారు.శనివారం భువనగిరి పట్టణంలోని స్థానిక శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏ ఎం ఆర్) నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి హాజరై మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో యాంటీబయోటిక్స్ వాడకం ఎక్కువ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ప్రజలు ఎలాంటి యాంటి బయోటిక్స్ వాడరాదన్నారు. ఇలా వాడటం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని తెలిపారు.అనంతరం వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య సిబ్బంది డాక్టర్ అర్జున్, హెచ్ ఈ ఓ మల్లికార్జున్, కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ నర్సరీలకు బ్యాగ్ ఫిల్లింగ్ కవర్లు అందచేసిన ఉపాధి హామీ ఏపీఓ



**ఆలేరు ఆర్సీ, నవంబరు 23(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో శనివారం రోజు గ్రామాల్లో 2025-2026 సంవత్సరానికి సంబంధించిన మొక్కల పెంపకం కోసం గ్రామ నర్సరీలకు బ్యాగ్ ఫిల్లింగ్ కవర్స్ ను ఉపాధి హామీ ఏపీఓ బి రమేష్ ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఈసీ ఎస్ శ్రీనివాస్, సాంకేతిక సహాయకులు ఎ మల్లేష్, డి శ్రీశైలం, జె యాదిరెడ్డి, డి నిర్మల మరియు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎం.జె.పి. ఐనవోలు క్రీడాకారుడు సహర్ష్



**ఐనవోలు,నవంబర్23,(తరంగాలు):** రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాలకు చెందిన విద్యార్థి సాహర్ష్ ఎంపికయ్యారు.గత నెల 17వ తేదీన హన్మకొండ జిల్లాలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో అండర్ 14 సాఫ్ట్ బాల్ ఎంపికలు జరుగగా ఐనవోలు మండల కేంద్రంలోని ఎం.జె.పి. ఐనవోలు పాఠశాల నుండి ముగ్గురు క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో సహర్ష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి హన్మకొండ జిల్లా జట్టులో స్థానం సంపాదించుకున్నాడు.ఈ నెల 24వ తేదీన మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు.దీనికి గాను పాఠశాల ప్రిన్సిపాల్ తిరునగిరి శ్రీలత,క్రీడాకారుణ్ణి అభినందిస్తూ పాఠశాలకి,జిల్లాకి మంచి పేరు తేవాలని తెలిపారు . ఉపాధ్యాయ బృందం క్రీడాకారులను,వ్యాయామ ఉపాధ్యాయుడు సందీప్ ని అభినందించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం..

-25వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్23(తరంగాలు):** మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 25 వార్డుకు చెందిన గంధం వెంకన్న కు 44 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రెడ్డి కాలనీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి,ఆధ్వర్యంలో శనివారం 25 వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి తో కలసి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిట్ల శ్రీనివాస్ పోగుల సృజన్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఎం సహాయ నిధి కింద చెక్కులు పొందిన లబ్ధిదారుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే సీఎం రేవంత్ రెడ్డి చాలా మెరుగైన పాలన అందిస్తూ సీఎం సహాయ నిధికి అప్లై చేసుకున్న కొద్ది కాలంలోనే ఆపద్బాంధవుడు లాగా అతి త్వరలో చెక్కులు ఇవ్వడం జరిగిందనీ,ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# జర్నలిస్ట్ కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెల్పిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్ తరంగాలు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు-సుజాత ల 15వ వివాహవార్షికోత్సవం సందర్భంగా స్థానిక గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గాజులరామారం పోచమ్మ బస్తిలో వారి నివాసం వద్ద వారిని కలిసి శాలువాతో సన్మానించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేపీ నాయకులు, డివిజన్ నాయకులు, వివిధ పత్రికల జర్నలిస్టు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ వారం నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలపై రివ్యూ అందించాలి..

-ఎమ్మెల్యే -బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 23(తరంగాలు):** ప్రతీ వారం అధికారులతో నిర్వహించే సమీక్ష సమావేశంలో భాగంగా శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మున్సిపాలిటీ, పబ్లిక్ హెల్త్, నేషనల్ హైవే అధికారులతో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో విఫలమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ అలాగే రోడ్స్ విస్తరణ, ప్రధాన రహదారుల మరమ్మత్తు పనులు, లైటింగ్ ఏర్పాట్లపై ప్రతీ వారం పూర్తయిన పనులపై రివ్యూ అందజేయాలి అని సూచించారు.పనులు ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చేయూత



**వరంగల్ ప్రతినిధి,నవంబర్,(తరంగాలు):** అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన ఖిల్లా వరంగల్ నివాసి విశ్వనాథం కుమారుడు రవీందర్ కు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయమందించారు. ఇందుకు సంబంధించిన చెక్కును ఎంపీ రవిచంద్ర శనివారం ఖిల్లా వరంగల్ పెరికవాడకు చెందిన రవీందర్ కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన ఎంపీ వద్దిరాజుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పోలీసు వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయింది





-పోలీసు చర్యలు హద్దులు మీరాయి

-భూ తగాదాలలో పోలీసుల జోక్యం పెరిగింది

-దళితులపైన బలహీనవర్గాలపైన పోలీసులు ఏకపక్షంగా కేసులు పెడుతున్నారు

-బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల పైన అక్రమ కేసులు పెడుతున్న ఎస్సై, సిఐ లను గుర్తించాము

-వారికి దీటుగా మండల పార్టీలు పనిచేయాలి

-నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట ఆర్సి, నవంబర్ 23(తరంగాలు):** నరసన్నపేట నియోజకవర్గంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు.నర్సంపేట నియోజక వర్గ బిఆర్ఎస్ పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ,మాజీ మార్కెట్ ఛైర్మెన్లు,క్లస్టర్ బాధ్యులు, ప్రజాప్రతినిధులు, పిఎసిఎస్ ఛైర్మెన్,ముఖ్య నాయకుల సమావేశం నర్సంపేట వాసవి కళ్యాణమండపంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ చర్యలు హద్దులు మీరాయని, ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి లేఖలు రాసిన పరిష్కారం లేదని, మున్సిపాలిటీల్లో, గ్రామాలలో, తండాలలో భూతగాదలలో పోలీసుల జోక్యం పెరిగిందని అన్నారు.అమాయకుల పైన ముఖ్యంగా గిరిజనులు, దళితులు,బలహీనవర్గాలపైన పోలీస్ లు ఏక పక్షంగా కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పైన అక్రమ కేసులు పెడుతున్న ఎస్ఐ సీఐ లను గుర్తించామని,వారికి దీటుగా మండల పార్టీలు పనిచేయాలన్నారు. జరుగుతున్న అవినీతి, అక్రమ కేసులపైనా రాష్ట్ర స్థాయి ఏజెన్సీ లను సంప్రదించి న్యాయపోరాటం చేస్తామన్నారు. హైకోర్టును ఎస్సీ, ఎస్టీ కమిషన్లతో పాటు హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేయడానికి, బిఆర్ఎస్ లీగల్ సెల్ అడ్వకేట్లను ఏర్పాటు చేసామన్నారు. నెక్కొండ, చెన్నారావు పేట, నర్సంపేట పోలీస్ స్టేషన్ లో ఎక్కువ అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు. అధికార పార్టీ నేతలు, పోలీస్ లు చేస్తున్న అవినీతి అక్రమాలపైనా అన్ని ఆదారాలు ఉన్నాయని, అవసరమైతే పోలీస్ స్టేషన్ల ముందు నిరసనలు, ధర్నాలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్ని కేసులు అయిన భయపడవద్దు,పార్టీ అండగా ఉంటుందన్నారు.ఎవరి పైన కేసు జరిగిన దానికి నేనే బాధ్యత వహిస్తానని, ఈ నెల 25 వ తేదీన మహబూబాబాద్ జిల్లాలో జరిగే లగచర్ల బాధితులకు అండగా మహబూబాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.చరిత్ర మలుపు తెప్పిన రోజు నవంబర్ 29 కేసిఆర్ దీక్ష దివాస్ ను నియోజకవర్గంలో పెద్దఎత్తున నిర్వహించాలని, త్వరలోనే కెసిఆర్ సమక్షంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశ కార్యక్రమం ఉంటుందన్నారు. నర్సంపేట నియోజక వర్గ అభివృద్ధికి నేను స్వయంగా కెసిఆర్ ను ఒప్పించి అనేక నిధులను తీసుకువస్తే నేడు వాటిని రద్దు చేపించారు.వీటిపైన నిరసనలకు సిద్ధంగా ఉండాలి. ప్రజా సమస్యలు, రైతుల సమస్యలు అయిన రైతు రుణమాఫీ, రైతు భరోసా. వరిధాన్యం,పత్తి కొనుగోళ్లకు దిక్కులేదు. సంవత్సర కాలంలో ఒక్క ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమం నర్సంపేట నియోజకవర్గంలో జరగలేదన్నారు. నేను తెచ్చిన నిధులతోనే పనులు జరుగుతున్నవి ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు.

# ఘనంగా బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



**వర్ధన్నపేట ప్రతినిధి, ,23నవంబర్,(తరంగాలు):** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు,మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గురుకుల పాఠశాలల సెక్రటరీగా పనిచేసి ఎంతోమంది పేద విద్యార్థులను ముందు తీసుకుపోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా పేద విద్యార్థులు సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో చదువుకొని డాక్టర్లు,ఇంజనీర్లు, పిహెడి స్కాలర్లుగా ఉన్నత స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. అదేవిధంగా పేద విద్యార్థులైన ఆనంద్, పూర్ణలు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడంలో ఎంతో శిక్షణ ఇచ్చి ప్రోత్సహించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఆత్మ చైర్మన్ గోపాలరావు,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ నూనె భిక్షపతి,కౌన్సిలర్లు తోటకూరి రాజమణి, బానోత్ అనిత శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్,సీనియర్ నాయకులు సిలివేరు కుమారస్వామి,తుమ్మల యాకయ్య,పొనుగోటి భాస్కర్ రావు,గొడిశాల శ్రీనివాస్ ,ఏరుకొండ వేణు గోపాలరావు, పొనుగోటి చందర్ రావు,పస్తం రాజు, ఐత ఎల్లయ్య,మన్నూరి సోము,పిట్టల రాజు, మరుపట్ల వేణు,మారపెల్లి వంశీ, మరుపట్ల మస్తాన్, గజ్జెల నవీన్,గడ్డం అశోక్, మల్లెపాక అశోక్,పడిశాల సతీష్ కంజర్ల మహేశ్, గబ్బెట బాబు, తాటికాయల సురేష్, కొమురయ్య, ఎలికట్టె యాకయ్య, ఆబర్ల సాయిలు, జాగిల్ల వీరస్వామి,తాంద్ర రాజేందర్, దుప్పెల్లి రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుంది

-ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

-నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్





**నల్లబెల్లి,నవంబర్ 23 (తరంగాలు):** కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. శనివారం నల్లబెల్లి మండలం మామిళ్ళ వీరయ్యపల్లె గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమ తో కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని, దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని సూచించారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముప్పు కృష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జ్యోతి,ఏపిఎం సునీత,నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, కిసాన్ సేల్ మండల అధ్యక్షులు ఏడాగుల సంపత్ రెడ్డి, మాజీ సర్పంచి శ్రీదేవి,నాయకులు జెట్టి రామ్మూర్తి,మునీందర్ .పూల్ సింగ్,అజ్మీర తిరుపతి,చిట్యాల ఉపేందర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# మహారాష్ట్ర విజయం మోడీ ఛరిష్మాకు నిదర్శనం




### -బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

**వరంగల్,23నవంబర్,(తరంగాలు):** ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు తెచ్చుకున్న మోడీ నాయకత్వంలోనే దేశ క్షేమం,అభివృద్ధి సాధ్యమవుతుందనే నమ్మకంతోనే మహారాష్ట్రలో విజయానికి నిదర్శనమని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు.మహారాష్ట్ర లో బీజేపీ విజయఢంకా మోగించడంతో గంట రవికుమార్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు టపాసులు పేల్చి,స్వీట్లు పంచి సంబురాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ ప్రధాని మోడీకి ఉన్న పాపులారిటీ ఏ మాత్రం తగ్గలేదన్నారు.మోడీ పాలనలోనే భారత్ అంతర్జాతీయంగా మరింత బలోపేతం అవుతుందని నమ్ముతున్నారని చెప్పారు.ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా ప్రభుత్వాన్ని స్థాపించడంతో షిండే వర్గం వారిని వ్యతిరేకించి భారతీయ జనతా పార్టీతో ప్రభుత్వాన్ని స్థాపించింది.ఇప్పుడు ప్రజలు ఇదే సరైన నిర్ణయం అని బీజేపీ కూటమి ప్రభుత్వాన్ని భారీ విజయంతో గెలిపిచ్చారని,కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతీయ జనతా పార్టీ వైపు వున్నరని మహారాష్ట్ర ఫలితాలు రుజువు చేసాయని తెలిపారు.పేదరికం, అవినీతి,ఉగ్రవాదం వంటి పీడల నుంచి విముక్తి పొందిన నవభారత నిర్మాణం కోసం యజ్ఞం చేస్తున్న భరతమాత ముద్దుబిడ్డ మోడీ అని కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా అబండాలు మోపినా ప్రజలు మోసపోలేదన్నారు. బీజేపీకి పట్టం మహారాష్ట్ర రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని నీచ రాజకీయాలు మానాలన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేశారని,ఇప్పటికైనా ఆయన కండ్లు తెరిచి మోడీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఒక్క గ్యారెంటీని సక్రమంగా అమలు చేయకుండా మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో అమలు చేశామని చెప్పినా తెలంగాణ సీఎంకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,రత్నం సతీష్,షా,జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్,ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్,ఎరుకుల రఘునారెడ్డి, మాచర్ల దీన్ దయాల్,రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బైరి మురళి కృష్ణ,జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సూరజ్ గౌడ్,పలు డివిజన్ అధ్యక్షులు,పెద్ద ఎత్తున బిజెపి,బీజేవైఎం కార్యకర్తలు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. మహారాష్ట్ర విజయం మోడీ ఛరిష్మాకు నిదర్శనం

## కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన

### నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ




**నల్లబెల్లి,నవంబర్ 23 (తరంగాలు):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని కస్తూర్బా పాఠశాలను నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని స్టాక్ రిజిస్టార్ ను,వంట సామాగ్రిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి తహసిల్దార్ భోజనం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు వేడి నీరు సరఫరా చేయాలని ఆదేశించారు. వీరి వెంట ఆర్ఐ రాజేంద్రప్రసాద్,ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ పక్కాగా నిర్వహించాలి

### -వర్ధన్నపేట ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**వర్ధన్నపేట,నవంబర్,(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటాను జాగ్రత్తగా పక్కాగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు.జిల్లాలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ సత్య శారదా శనివారం వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 30 లోగా డాటా ఎంట్రీ పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు.ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో రామ్ రెడ్డి,సిపిఓ గోవిందా రాజన్,వర్ధన్నపేట తహసిల్దార్ విజయ సాగర్,ఎంపీడీవో వెంకటరమణ,ఈడీఎం రాజకుమార్ లు ఉన్నారు.

## కమలమ్మ భౌతిక దేహానికి పెద్ది సుదర్శన్ రెడ్డి నివాళి



**నర్సంపేట ఆర్సి,నవంబర్ 23 (తరంగాలు):** నెక్కొండ మండలం దీక్షకుంట్ల గ్రామ మాజీ 10 వ వార్డు మెంబర్ తోట యాకయ్య తల్లి తోట కములమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి వారి భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి వెంట నెక్కొండ మండల మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,దీక్షకుంట్ల నాయకులు ఓంకార్, అందె వీరన్న, కూస సాంబమూర్తి, వల్లాజీ శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## టీజీఓ జిల్లా అధ్యక్షులు రాంరెడ్డికి ఘన సన్మానం



**వర్ధన్నపేట,23నవంబర్,(తరంగాలు):** వరంగల్ జిల్లా ముఖ్య కార్యా నిర్వహణ అధికారి (సిఈఓ) రాంరెడ్డి తెలంగాణ గెజిటెడ్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మొదటిసారిగా వర్ధన్నపేట మండల పరిషత్ కార్యాలయానికి రావడంతో వర్ధన్నపేట నాలుగో తరగతి ఉద్యోగులు సంఘం సమితి అధ్యక్షులు రవీందర్,ఉపాధ్యక్షులు ప్రభుదాస్,కో ఆప్షన్ మెంబర్ గాయాల సుమన్ లు జెడ్పీ సీఈవో రాంరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా సిఈఓ రాంరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ మీడియా ప్రీమియర్ లీగ్ పోస్టర్ ఆవిష్కరించిన ఎంపి రవిచంద్ర



**వరంగల్ ప్రతినిధి ,నవంబర్,(తరంగాలు):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర డిజిటల్ మీడియా ప్రీమియర్ లీగ్ పోస్టర్ ఆవిష్కరించారు.పలు యూట్యూబ్ ఛానెల్స్ లెట్స్ సెలెబ్రేట్ క్రికెట్ పేరుతో ఈ క్రికెట్ లీగ్ నిర్వహిస్తున్నాయి.హైదరాబాద్ యూసుఫ్ గూడ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఈనెల 24వతేదీ ఆదివారం సాయంత్రం 7గంటలకు ప్రారంభమవుతాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఎంపీ రవిచంద్రను సిగ్నేచర్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ మహేందర్, జర్నలిస్టులు అంజలి, వినయ్,ఉపేందర్ లు ఆహ్వానించారు.

## ఓటరు నమోదు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎలక్ట్రోల్ అబ్జర్వర్ అయేషా



**వర్ధన్నపేట,నవంబర్23(తరంగాలు):** సంక్షిప్త సవరణ -2025 లో భాగంగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో ఎలెక్ట్రోల్ అబ్జర్వర్ ఐఏఎస్ ఆయేషా మస్రత్ ఖానం ఓటరు నమోదు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.శనివారం వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామ బూత్ నెంబర్ 228,229 లను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా బిఎల్ఓ ల యొక్క రిజిస్టరులను తనిఖీ చేసి,తగు సూచనలు చేశారు.కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వరంగల్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ సత్యపాల్ రెడ్డి,తహసిల్దార్ విజయ సాగర్,ఆర్ఐ ఆసీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీజీపీ చేతులమిదిగా రివార్డ్స్ అందుకున్న సీఐ సర్వయ్య


### -అత్యధిక కన్విక్షన్ రేట్ గా మహబూబాబాద్ జిల్లా

### -గంజాయి కేసు లో 11 కన్విక్షన్స్,39 మందికి జైలు శిక్ష.



**కేసముద్రం,నవంబర్ 23, (తరంగాలు)** శనివారం తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన రివార్డ్ మేళాలో రాష్ట్రావ్యాప్తంగా గంజాయి కేసులలో ఎక్కువ కన్విక్షన్స్ మహబూబాబాద్ జిల్లా కు వచ్చినందుకు గాను తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతులమిదిగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన పోలీసు అధికారుల లో భాగంగా మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య రివార్డ్స్ అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ...మహబూబాబాద్ జిల్లా లొ గంజాయి కేసులకు సంబంధించి ఎక్కువ కన్విక్షన్స్ రావడం అభినందనీయం అని అన్నారు.ఒక కేసులో దొషికి శిక్ష పడాలి అంటే కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ నుండి స్టేషన్ అధికారుల వరకు సాక్షులను ప్రవేశపెట్టడంలో,దర్యాప్తు చేయడంలో ఎంతో శ్రమపడాల్సి ఉంటుంది అన్నారు.గంజాయి కేసులలో కన్విక్షన్స్ రావడంలో ప్రతిభ కనపరిచిన సిబ్బంది అధికారులకు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య,మరిపెడ ఎస్.ఐ సతీష్,బయ్యారం ఎస్.ఐ తిరుపతి తెలంగాణ రాష్ట్ర డీజీపీ చేతులమిదిగా రివార్డ్స్ అందుకున్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**హైదరాబాద్,23నవంబర్,(తరంగాలు):** బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండలం,తొర్రూరు బస్టాండ్ అభివృద్ధికి నిధుల మంజూరు చెయ్యాలని కోరినట్లు తెలిపారు.దీనికి మంత్రి సానుకూలంగా స్పందించిన త్వరలోనే నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని అన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
విద్యనభ్యసించే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస కాలనీ మినీ స్టేడియం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలను శనివారం కొత్వాల ఒలింపిక్ జెండా ఊపి క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే క్రీడల్లో నైపుణ్యత ప్రదర్శించాలని అన్నారు. క్రీడల పట్ల ఆసక్తి వున్నా వారికి మానసిక ఉల్లాసం,ఉత్సాహం ఎంతగానో ఉంటుందని కొత్వాల అన్నారు.నూతనంగా ఎంపికైన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ను సన్మానించిన కొత్వాల ఇటీవల నూతనంగా ఎంపికైన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు, అధ్యక్షులు డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి,ఉపాధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు,చైర్మన్ కె.మహేందర్, సెక్రటరీ ఆర్.రాజేంద్రప్రసాద్,ఇతర సభ్యులను కొత్వాల శాలువా, బొకేలతో సన్మానించారు.ఈ సందర్భంగా విజేతలకు కొత్వాల మెడల్, మెరిట్ సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ పరంధామరెడ్డి, మున్సిపల్ కమీషనర్ సుజాత, ఒలింపిక్ అసోసియేషన్ బాధ్యులు గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి,వై.వెంకటేశ్వర్లు,ఆర్.రాజేంద్రప్రసాద్,కి.మహేందర్,పాల్వంచ బ్రాండ్ అంబేస్డ్ సింధు తపస్వి,అథ్లెటిక్ కోచ్ లు నాగేందర్, మల్లిఖార్జున్,గిరి,ఇందు,కృష్ణ, మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య,కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము,పులి సత్యనారాయణ,దారా చిరంజీవి, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కార్తిక వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,గోపా హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షులు**



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 23 (తరంగాలు)**
నేడు ఖిలో వరంగల్ చిల్డ్రన్ పార్క్ లో (ఆదివారం) ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుచున్న 22వ,గౌడ కార్తిక వనభోజన కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గౌడ సోదరులందరూ కుటుంబ సభ్యులతో హాజరుకావాలని గోపా హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్,కొండ సురేఖ,దనుసరి సీతక్క,టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం నందు కళాకారులచే సాంస్కృతి కార్యక్రమాలు,పిల్లలకు,పెద్దలకు వివిధ రకాల ఆటల పోటీలు ఉంటాయి.రాష్ట్రము లో ఎంతో పేరుగాంచిన ఖిలో వరంగల్ లో జరుగుతున్న ఈ గౌడ కార్తీక వనభోజన కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గౌడ సోదరులందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫోరం తెలంగాణ స్టేట్ సెక్రటరీగా లేదల్ల రవీందర్



**నర్సంపేట ఆర్సీ, నవంబర్ 23(తరంగాలు):**
ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫోరం తెలంగాణ స్టేట్ సెక్రటరీగా లేదల్ల రవీందర్ నియామ కమయ్యారు. గీసుకొండ మండలంలోని గొర్రెకుంట గ్రామానికి చెందిన మాజీ సివిల్ సప్లై జిల్లా మేనేజర్ లేదళ్ల రవీందర్ ను నేషనల్ చైర్మన్ కలకోట్ల రాజ్ కుమార్ నేషనల్ ప్రెసిడెంట్ ఇనుముల షాంబాబు నియమించారు. లేదల్ల రవీందర్ చిన్న స్థాయి నుండి జిల్లా అధికారిగా నిబద్ధతతో తన ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి జిల్లా అత్యుత్తమ అధికారిగా ప్రభుత్వం గుర్తించిందని తన ఉద్యోగంలో బాధ్యతగా సక్రమంగా నిర్వహించి అధికారుల, ప్రజల మన్నలను చవిచూచారని అందులకు గాను రవీందర్ ని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫోరం తెలంగాణ స్టేట్ సెక్రెటరీగా నియమించినామని తెలిపారు.ఈ saలెదల్లరవీందర్. పత్రికాముఖంగా మాట్లాడుతూ ఎక్కడైతే ప్రజలు సమస్యల కోసం ఇబ్బంది పడుతున్నారొ అక్కడ మా సంస్థ ద్వారా న్యాయం చేస్తానని న్యాయం జరిగే వరకూ మా సంస్థ పోరాటం చేస్తుందని అన్నారు. తనకు ఇంత గొప్ప అవకాశం కల్పించిన చైర్మన్ రాజ్ కుమార్. ప్రెసిడెంట్ ఇనుముల షాంబాబు. కృతజ్ఞతలు తెలిపారు.

# డబ్బులు ఇచ్చిన,డబ్బులు తీసుకున్న చట్టపరమైన చర్యలు తప్పవు

**-నిజమైన అర్హులకు న్యాయం చేసే బాధ్యత నాది**
**-పేదలకు ఇండ్లు ఇవ్వడం మా ప్రాథమిక హక్కు,**
**-తప్పకుండా మీ ఎమ్మెల్యేగా మీకు ఇల్లు అందిస్తాం..**
**-వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 23 (తరంగాలు)**
హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో నిర్మించిన రెండు పడకల ఇళ్లను నిజమైన అర్హులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా గతంలో రెండు పడకల కోసం కేటాయించిన స్థలంలో ఉన్న అర్హులకు ఇళ్లను అందిస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు శనివారం రోజున హనుమకొండలోని అంబేద్కర్ నగర్,జితేందర్ నగర్ లలో పర్యటించారు.నేరుగా స్థానిక ప్రజల ఆవాస గృహలను పరిశీలించారు.నిర్మాణం చేపట్టి చాలా ఏళు ్లగా తమ స్వార్ధ రాజకీయాల కోసం,దళారుల లబ్దిల కోసం జాప్యం చేశారాని మండిపడ్డారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ...నాలుగు నుంచి ఐదు సార్లు జిల్లా కలెక్టర్,ఎంపీ లతో చర్చలు జరిపినమని,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెండు పడకల ఇళ్లకు ప్రభుత్వం కొత్త విధివిధానాలను రూపొందిస్తున్న క్రమంలో కొద్దిగా జాప్యం జరిగినా మాట వాస్తవమే అని గతంలో కూడా చెప్పిన,ఎన్నికల ముందు కూడా చాలా సందర్భాల్లో చెప్పిన విధంగా డబ్బులు ఇచ్చిన వాళ్లకు,అర్హులు కానీ వాళ్లకు ఇల్లు రావు మా పార్టీ వాళ్ళు అయినా,ప్రతిపక్ష పార్టీ వాళ్ళైనా డబ్బులు తీసుకుంటే సహించేది లేదన్నారు.ఇప్పటికే కలెక్టర్ కార్యాలయంలో భూ నిర్వాసితుల లబ్ధిదారుల పేర్లు ఉన్నాయి.వాళ్ళకి చట్ట ప్రకారమే ఇళ్లను అందిస్తాం అన్నారు.పోతన నగర్,న్యూ శాయంపేట నిర్వాసితులకు ఇళ్లను అందించే భాధ్యత నాది.నేను గతంలో పాదయాత్ర చేసినప్పుడు ప్రతి ఒక్కరి సమస్య చూసిన తప్పకుండా న్యాయం చేస్తానన్నారు.ఇళ్ల పేరుతో డబ్బులు తీసుకొని తిరిగి ఇవ్వని వాళ్లను బాజాప్తా జైల్లో పెట్టిస్తా మా ప్రజా ప్రభుత్వం తెరిచిన పుస్తకం లాగా పరిపాలన కొనసాగిస్తుంది.ఇల్లు రాని వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో చోటు కల్పిస్తానని హామీ ఇచ్చిచారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, నాయకులు తోట పవన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి పట్టం కట్టిన మహారాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు

**-మహారాష్ట్ర విజయం మోడీ ఛరిష్మాకు నిదర్శనం**
**-పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీప్రసాద్**
**-పరకాల నియోజకవర్గంలో జోరుగా మహారాష్ట్ర విజయోత్సవ సంబరాలు**



**పరకాల,23నవంబర్,(తరంగాలు ):**
ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు తెచ్చుకున్న మోడీ నాయకత్వంలోనే దేశ క్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందనే నమ్మకంతోనే మహారాష్ట్రలో బిజెపి విజయం నిదర్శనమని బిజెపి రాష్ట్ర నాయకులు కాళీ ప్రసాద్ రావు అన్నారు.మహారాష్ట్రలో బిజెపి విజయడంక మోగించడంతో కాళీ ప్రసాద్ రావు బిజెపి నాయకులతో కలిసి టపాసులు పేల్చి,స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీకి ఉన్న పాపులారిటీ ఏమాత్రం తగ్గలేదన్నారు.మోడీజీ పాలనలోనే భారత్ అంతర్జాతీయంగా మరింత బలోపేతం అవుతుందని నమ్ముతున్నారని చెప్పారు.ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా ప్రభుత్వాన్ని స్థాపించడంతో షిండే వర్గం వ్యతిరేకించి భారతీయ జనతా పార్టీతో ప్రభుత్వాన్ని స్థాపించిందని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రజలు ఇదే సరైన నిర్ణయమని బిజెపి కూటమి ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపించారని అన్నారు.కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నారని మహారాష్ట్ర ఫలితాలు రుజువు చేశాయన్నారు. పేదరికం, అవినీతి,ఉగ్రవాదం వంటి పీడల నుంచి విముక్తి పొందిన నవభారత నిర్మాణం కోసం యజ్ఞం చేస్తున్న భరతమాత ముద్దుబిడ్డ మోడీజీ అని కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా, అబాండాలు మోపిన ప్రజలు మోసపోలేదన్నారు. బిజెపికి పట్టం కట్టిన మహారాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, మండల, నాయకులు, ప్రజా ప్రతినిధులు బిజెపి పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థుల చదువులకు తోడ్పడాలి



**-కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి**
**-అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో పుస్తకాలు,స్టేషనరీ పంపిణీ**

**హనుమకొండ,23నవంబర్,(తరంగాలు):**
నిరుపేద విద్యార్థుల విద్యకు సహకరించడానికి తమ సంస్థ ద్వారా తోడ్పాటు అందించామని,ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ కే అనితారెడ్డి సూచించారు. అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి ఆద్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా గతవారం పిల్లలతో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో హనుమకొండలోని కృష్ణ కాలనీ,వాజ్ పేయి నగర్ కు చెందిన స్లమ్ పిల్లలు తమ చదువుల కొరకు పాఠ్యపుస్తకాలు, పుస్తకాలు కావాలని కోరడం జరిగిందని,తక్షణమే స్పందించి శనివారం వారి విద్యా అవసరాలకు అనుగుణంగా కృష్ణ నగర్ కాలనీలోని 84 మంది ప్రభుత్వ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల నిరుపేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందజేసినట్లు అనితా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల చదువులకు ప్రభుత్వం అనేక రకాలుగా సహాయం చేస్తున్న కూడా కుటుంబ ఆర్థిక స్థితిగతుల వలన పూర్తిస్థాయిలో విద్యా అవసరాలు,వారికి కావలసిన పరికరాలు అందట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిని దృష్టిలో ఉంచుకొని నిరుపేద విద్యార్థుల విద్యకు సహకరించడానికి తమ తోడ్పాటును మేము అందించామని, ప్రతి ఒక్కరు నిరుపేద విద్యార్థుల చదువులకు సహకారం అందించాలని కోరారు. అంతేకాక ఉన్నతమైన లక్ష్యంతో మంచి చదువు చదవాలని వారిని అభినందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సి బిక్షపతి,హెడ్మాస్టర్ హరి ప్రసాద్,ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, గంగా భవాని,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా శ్రీమన్నారాయణీయ సహస్ర గళార్చన

**-భక్తుల స్తోత్ర సమర్పణతో పులకించిన సప్తగిరులు**





**తిరుమల,నవంబరు 23 తరంగాలు** తిరుమలలోని ఆస్థాన మండపం వేదికగా శ్రీమన్నారాయణ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీమన్నారాయణీయం సహస్ర గళార్చన కార్యక్రమంతో సప్తగిరులు పులకించాయి. ఉదయం పదిన్నర గంటలకు మొదలైన కార్యక్రమం సాయంత్రం ఆర గంటల వరకు నిరాటకంగా కొనసాగింది. 1036 శ్లోకాలతో కూడిన శ్రీమన్నారయణీయం కేరళ రాష్ట్రంలో సుప్రభాత పారాయణగా ప్రాచుర్యంలో ఉంది. తమిళనాడులోనూ ఈ పారాయణ చేస్తోన్న భక్తులు అనేకమంది ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా శ్రీవారి సన్నిధిలో ఈ పారాయణం ఏర్పాటు చేశారు. సుమారు 1200 మందికి పైగా సాధకులు స్తోత్ర సమర్పణ చేశారు. అగ్రేపశ్యామి, సాంద్రాయనం బృందాలు గత రెండేళ్లుగా ఈ పారాయణంపై సాధకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వచ్చాయి. శ్రీమన్నారాయణీయ పారాయణం అభ్యసించిన వారంతా తిరుమల క్షేత్రంలో గళార్చనలో పాల్గొని నృసింహ భజన, హనుమాన్‌చాలీసా, జయజనార్ధన భజన, గోవిందనామాలు, రాధేభజన, పంచరత్న స్తోత్రాలను పారాయణం చేశారు. టీటీడీ అడిషినల్ ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీమన్నారాయణీయ సహస్ర గళార్చనలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహిండచం సాధారణ విషయం కాదని, ఇందుకు కృషి చేసిన అరుణ, టీటీడీ డిఈ చంద్ర శేఖర్ లను అభినందించారు. మనుషులకు మానసిక దృఢత్వం చాలా అవసరమని చెప్పారు. ఇలాంటి సామూహిక పారాయణం వల్ల మనకు మానసిక దృఢత్వం ఏర్పడుతుందని తెలియజేశారు.

# 26వ తేదీన జరుగు రైతు కార్మిక సంఘాల ర్యాలీని జయప్రదం చేయండి

**-విస్తృతంగా ప్రచారం చేసిన కార్మిక రైతు సంఘాల నాయకులు**



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 23 (తరంగాలు)** కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై విధానాలను నిరసిస్తూ ఈనెల 26వ తేదీన వరంగల్, రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు జరుగు రైతు కార్మిక సంఘాల ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ రైతు కార్మిక సంఘాల నాయకులు వరంగల్ కూరగాయల మార్కెట్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మార్కెట్లోని కార్మికులకు కూరగాయల కొనుగోలు చేసేందుకు వచ్చిన ప్రజలకు వారు కరపత్రాలు పంచారు చేశారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా వీరగోని శంకరయ్య గోనె కుమారస్వామి సోమిడి శ్రీనివాస్ ముక్కెర రామస్వామి గన్నారపు రమేష్ గంగుల దయాకర్ లో మాట్లాడారు. రైతులందరికీ పూర్తిగా పంట రుణాలు మాఫీ చేయాలని ,రైతు వ్యతిరేక మూడు నెలల చట్టాలను రద్దు చేయాలని ,నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని, నెలకు కనీస వేతనం 26,000గా ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థల , ప్రైవేటీకరణ ఆపాలని భూసేకరణ చట్టం 2013 ను అమలు చేయాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని మహిళలు దళితులు గిరిజనులు మైనారిటీలపై జరుగుతున్న దాడులను హత్యలను అత్యాచారాలను అరికట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏం సాగర్ సుధమల్ల భాస్కర్ ఎంఏ పాషా ఓదెల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**-భక్తజన సంద్రంతో మారుమోగిన గోపనపల్లి రంగనాథ్ స్వామి దేవాలయ ప్రాంగణం.**

**-భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు.**



**శేరిలింగంపల్లి నవంబర్ 23 (తరంగాలు)** గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి రంగనాథ్ స్వామి దేవాలయం వద్ద ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ హాజరై అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆధ్యాత్మికతతో నిండిన వేడుక దేవాలయం ప్రాంగణం. రంగురంగుల పూలతో అలంకరించబడింది. ప్రత్యేక మండపంలో విఘ్నేశ్వరుడు, శ్రీ సుశ్రీ బ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. అయ్యప్ప భజనలతో ప్రాంగణం స్వామి నామస్మరణతో మారుమోగింది. స్వామి వారికి విశిష్ట పూజా కార్యక్రమాలుపాలాభిషేకం, నెయ్యాభిషేకం, పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిరాటంకంగా కొనసాగాయి. అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు. ఈ పూజ కార్యక్రమంలో సుమారు 1000 పైచిలకు మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. వీరితో పాటు సుమారు 2 వేల మంది సాధారణ భక్తులు అయ్యప్ప స్వామి పూజకు తరలివచ్చారు. ఈ సందర్భంగాకార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన తప్పక కలిగి ఉండాలని అన్నారు .అయ్యప్ప స్వామి ఆచరించే నియమాలు భక్తులను నీతినిష్టలకు ప్రేరేపిస్తాయి అన్ని అన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఒకసారి అయ్యప్ప మాల ధరించి స్వామి సేవలో పాల్గొనాలి" అని పిలుపునిచ్చారు. స్వామి వారి పడిపూజా మహెూత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప తప్పక ఉంటుందని పేర్కొన్నారు. పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములతో పాటు పూజకు హాజరైన వేలాదిమంది భక్తులకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఎత్తున అన్నదానం (బిక్ష) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అయ్యప్ప స్వాములు, మహిళలు, పిల్లలు, గోపనపల్లి గ్రామస్థులు తదితరులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే ఈనెల ఆఖరికి పూర్తి

**-కేఎల్ఆర్**



**ఎల్.బి.నగర్, నవంబర్ 23 (తరంగాలు)** సమగ్ర కుటుంబ సర్వేతో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు వస్తాయని మహేశ్వరం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీఇంచార్జ్కేఎల్ఆర్అన్నారు,కులగణనతో పేదలకు అధిక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పేర్కొంటూ నవంబర్ 30 నాటికి సర్వే పూర్తి చేయాలని సీఎం సూచించినట్లు కేఎల్ ఆర్ తెలిపారు. ఆయన మహేశ్వరం లో శని వారం మీడియా తో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 6 నుంచి కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే - కులగణన పూర్తి కావొచ్చిందని లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాల్టికి మహేశ్వరం నియోజకవర్గంలో దాదాపు 90% మేర ఇంటింటి సర్వే పూర్తి చేశారని కేఎల్ఆర్ తెలిపారు. అధికార యంత్రాంగం సెలవు దినాల్లోనూ ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తోందని కిచ్చెన్న కితాబు ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు నవంబర్ 30 నాటికి సమగ్ర సర్వే పూర్తి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహా పడిపూజ లో పాల్గొన్న ఆదిభట్ల చైర్మన్ నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం నవంబర్ 23 (తరంగాలు)** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల శనివారం అయ్యప్ప మహాపడి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నాడు. అనంతరం వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని, స్వామి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని అన్నారు. జమ్మ వెంకటేష్ గురుస్వామి ఆదిభట్ల నుండి శబరిమలై కు పాదయాత్రగా నాలుగు సార్లు దిగ్విజయంగా పూర్తి చేసుకొని విచ్చేసిన సందర్భంగా ఆదిభట్ల అయ్యప్ప సేవా సమితి సన్నిధానం గురు స్వాములతో కలిసి వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల అయ్యప్ప సేవా సమితి సన్నిధానం గురు స్వాములు శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, సమ్ రెడ్డి మహిపాల్ రెడ్డి, తిరుమలరెడ్డి, శ్రీనివాస్ చారి, ప్రకాష్ గౌడ్ మరియు అయ్యప్ప భక్తులు గ్రామస్తులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు మన బాధ్యత.

**మేడిపల్లి తహసీల్దారు షేక్ హసీనా**



**మేడిపల్లి, నవంబర్ 23 (తరంగాలు)** 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు అందరూ తప్పకుండా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని మేడిపల్లి తహసీల్దారు షేక్ హసీనా తెలిపారు. శనివారం నాడు మేడిపల్లి మండల తహసీల్దారు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జనవరి 1,2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు నమోదు కోరకు తమ తమ డివిజన్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు సెంటర్ లో బి.ఎల్.ఓ వద్ద తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలు నడుస్తాయని తెలిపారు.

# అంబరాన్నంటిన బీజేపీ శ్రేణుల సంబరాలు



**నర్సంపేట ఆర్సీ, నవంబర్ (తరంగాలు):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధించడంతో బీజేపీ శ్రేణుల సంబరాలు చేసుకున్నారు. నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్ ఆధ్వర్యంలో నెక్కొండ మండలంలోని అంబేద్కర్ సెంటర్లో బాణసంచా పేల్చి మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంత విజయవంతం చేసిన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ స్వీట్లు పంచుతూ విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి తెలంగాణ లక్ష్మయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు సురేష్,నెక్కొండ మండల సభ్యత్వ నమోదు ప్రముఖ దామరచర్ల రామారావు, రాంపల్లి రాజగోపాల్,గడ్డల సతీష్,కాసాని వీరస్వామి, భారతీయ జనతా పార్టీ, అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# అపరిచితులతో లైంగిక సంపర్కం ప్రమాదం




**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్**

**మహబూబాబాద్,నవంబర్.22 తరంగాలు**

అపరిచితులతో లైంగిక సంపర్కం ప్రమాదమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. పూర్ణ సురక్ష కేంద్రం ద్వారా హెచ్ఐవి మరియు సుఖ వ్యాధులకు సంబంధించిన సేవలు అన్ని ఒకేచోట ఉచితంగా లభిస్తాయని అంతేకాకుండా కన్సల్టేషన్ చికిత్స ఇతర సంబంధిత సేవలు కూడా ఉచితంగా అందుతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ పేర్కొన్నారు శుక్రవారం పట్టణంలోని స్థానిక లయన్స్ క్లబ్ లో జరిగిన అన్ని శాఖల సమన్వయ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ హెచ్ఐవి లేదా సుఖవ్యాధుల బారిన పడే ప్రమాదం ఉన్నవారు లేదా హెచ్ఐవి నెగటివ్ గా ఉన్నప్పటికీ హెచ్ఐవి లేదా లైంగిక సుఖ వ్యాధులు దారి తీసే ప్రమాదకర ప్రవర్తన పద్ధతులు పాటించేవారు ఈ వ్యాధుల బారిన పడకుండా నెగటివ్ గానే ఉండేందుకు అవసరమైన సేవలు అందించడమే సంపూర్ణ సురక్ష కేంద్రాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ చట్టం ప్రకారము హెచ్ఐవి సోకిన లేదా ప్రభావితమైన వ్యక్తి పట్ల వివక్ష చూపడము లేదా తప్పుగా ప్రవర్తించడం చట్టరీత్యా నేరమని ఒకవేళ ఎవరితోనైనా అలా ప్రవర్తిస్తే ఆవ్యక్తికి కనీసము మూడు నెలల నుంచి రెండేళ్ల వరకు జైలు శిక్ష విధించబడుతుందని దీంతోపాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధించవచ్చునని లేదా రెండు శిక్షలు కూడా విధించవచ్చునని ఆయన పేర్కొన్నారు.క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ఇప్పటినుండి హెచ్ఐవి స్క్రీనింగ్ అవసరమైన వారికి చేయవలసి ఉంటుందని దాని కచ్చితత్వం కోసం సంపూర్ణ సురక్ష కేంద్రానికి తీసుకువచ్చి నిర్ధారించాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్ కుమార్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నితీష్, ఏ ఆర్ టి సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేందర్, డైక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసుమతి, హెచ్ఐవి ఎయిడ్స్ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ రమేష్ కౌన్సిలర్ రమేష్, హెల్త్ ఎడ్యుకేటర్ రాజు, గీత, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సర్వోదయ యూత్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, వై ఆర్ జీకే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, టీ హబ్ మేనేజర్ అనురాధ, జిల్లా టీవీ ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత అశోకు లింక్ వర్కర్లు ల్యాబ్ టెక్నీషియన్లు డయాలసిస్ సెంటర్ టెక్నీషియన్లు, గవర్నమెంట్ నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

**-జిల్లా పౌరసంబంధాల అధికారి పి.రాజేంద్రప్రసాద్**




**మహబూబాబాద్, నవంబర్.23తరంగాలు**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన లబ్దిదారులకు ప్రతి నెల రూ.3000/-ల చొప్పున పెన్షన్నుమీడియా అకాడమి ద్వారా అందించడం జరుగుతున్నది. జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాలు ఈ సంవత్సరం 2024-2025కు సంబంధించిన లైఫ్ సర్టిఫికేట్లను జిల్లా పౌరసంబంధాల కార్యాలయానికి తేది.26.11.2024 లోపు అందజేయవలసిందిగా జిల్లా పౌరసంబంధాల అధికారి, పి.రాజేంద్రప్రసాద్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు



**మహబూబాబాద్,నవంబర్.23 తరంగాలు**

ప్రతి ఏటా డిసెంబర్ మూడో తారీఖున అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించే క్రమంలో శనివారం మహిళ,శిశు,దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని ఎన్.టి.ఆర్. స్టేడియం నందు జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలను జిల్లా సంక్షేమ అధికారి శిరీష ప్రారంభించి నిర్వహించారు.

# పింఛను దారుల మహాధర్నాను విజయవంతం చేయాలి

**-ఈనెల 26న హైదరాబాదులో పింఛన్ దారుల మహా ధర్నా**

**-వి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కారుమంచి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో:**

ఎన్నికల సమయంలో వికలాంగులు, వితంతు, వృద్ధులు,చేనేత కార్మికుల పించను పెంచుతామని చెప్పిన హామీని అమలు చేయాలని వి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కారుమంచి వెంకన్న డిమాండ్ చేశారు.వికలాంగుల పింఛను 6000 రూపాయలను అమలు చేయటానికి నోచుకోని రేవంత్ రెడ్డి సర్కారుపై యుద్ధానికి సిద్ధంగా ఉండాలని కారుమంచి వెంకన్న అన్నారు.వికలాంగులు వితంతు,వృద్ధులు,చేనేత కార్మికుల సమాజం సిద్ధపడాలని పిలుపునిచ్చారు.6 గ్యారంటీల అమలులో పింఛన్ ఉంది అనే విషయాన్ని



గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగుల సమాజాన్ని మోసం చేసిందన్నారు.పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చిన నాటి నుండి అమలు చేశారు.ఇకనైనా సోయి తెచ్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల, విత, చేనేత కార్మికులకు ఇచ్చిన హామీ పింఛన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.హైదరాబాదులో జరిగే పరిణామాలకు రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని హెచ్చరించారు.నవంబర్ 26న హైదరాబాదులో జరిగే చేయూత పించను దారుల మహాధర్నాను విజయవంతం చేయాలని గ్రామ గ్రామాన వికలాంగులు వితంతువులు వృద్ధులు చేనేత కార్మికులు లక్షలాదిగా తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ వి హెచ్ పి ఎస్.ఎమ్మార్పీఎస్ నాయకులు.కోటా కోటేశ్వరరావు.కర్ష రమేష్. కంచర్ల వెంకటేశ్వర్లు. మాగంటి బాబురావు, మోదుగు రమేష్. తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటిని కలిసిన రెడ్డి సమాఖ్య నాయకులు



**పినపాక ఆర్ సి /తరంగాలు**

రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని హైదరాబాద్ లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో మణుగూరు రెడ్డి సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సంఘం నాయకులు కలిసినట్లు శనివారం తెలిపారు.. మణుగూరు మండలంలో రెడ్డి సంఘం భవన్ కు నిధులు మంజూరు చేయాలని, స్థలాన్ని కేటాయించాలని కోరారు. అనంతరం మర్యాద పూర్వకంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి శాలువా కప్పి, వ్యవసాయ రంగానికి చిహ్నమైన ఎద్దుల బండి అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, పినపాక మండల రెడ్డి సంఘం నాయకులు , ఉడుముల తిరుపతి రెడ్డి, సీరపు గణేష్ రెడ్డి, మైత్రి గ్రూప్స్ అధినేత సానికొమ్మ వెంకటరెడ్డి, సానికొమ్మ వెంకటేశ్వర రెడ్డి బిఎస్ఎన్ఎల్ , గాయం అవినాష్ రెడ్డి, బంకు శ్రీనివాస రెడ్డి ,జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



**ఆలేరు ఆర్సీ, నవంబరు 23(తరంగాలు) :**

నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోనే రిజర్వేషన్లను వెంటనే అమలు అయ్యేటట్టుగా చూడాలని కోరుతూ రిజర్వేషన్లు అందకపోవడం వల్ల ఎంతోమంది డిగ్రీ పీజీ బీటెక్ బిఈడి చదువుకున్న మాదిగ విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు దొరకకపోవడం వల్ల ఎంతో మంది విద్యార్థులు నిరాశకు గురవుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో వెంటనే రిజర్వేషన్లు అమలు చేయాలని కోరడం జరిగింది. రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపే బాబు, రాజు, ప్రభాకర్, నరేష్, ఉపేందర్, సిద్దు, భాస్కర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# మీడియా సమాజానికి అద్దం లాంటిది

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**




**నల్గొండ ఆర్సీ,నవంబర్23(తరంగాలు):**



మీడియా సమాజానికి అద్దం లాంటిదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి చౌరస్తాలో జిల్లా ప్రెస్ క్లబ్ ను ప్రారంభించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో మంచితో పాటు,కొన్ని లోపాలు ఉంటాయని, వాటిని తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా యంత్రాంగం తరపున తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.మీడియా సమాజానికి పారదర్శకంగా, స్ఫూర్తితో పనిచేసి సమాజానికి మంచి చేసేందుకు కృషి చేయాలన్నారు.మీడియా ప్రతినిధులకు సంబంధించిన సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని,జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయం తనతో పాటు,రాష్ట్రా రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టిలో ఉందని,ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.నల్గొండ జిల్లాకు శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి యు.వెంకటేశ్వర్లు, నల్గొండ ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,గౌరవాధ్యక్ష్యులు కృష్ణారెడ్డి,ట్రెజరర్ గుండాల యాదగిరి,సీనియర్ పాత్రికేయులు, పలువురు బ్యూరో రిపోర్టర్లు,స్టాఫ్ రిపోర్టర్లు,వీడియో జర్నలిస్టులు,ఫోటో జర్నలిస్టులు,తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

**ఆలేరు ఆర్సీ, నవంబరు 23(తరంగాలు) :**







యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో రాయగిరి పరిధిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ప్రారంభ ఉపన్యాసంలో ఫార్మసీ వారోత్సవాల తీమ్ థింక్ హెల్త్ థింక్ ఫార్మసీ ప్రసంగించారు. ఈ వారోత్సవాల సందర్భగా నిర్వహించిన వ్యాసరచన పోటీలు మరియు క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, ఏవో సునీత, రాజీవ్, ఇస్మాయిల్, ప్రియాంక, అమూల్య, సాహితీ, పారిజాత, అమర్నాథ్, నాగరాజ్, అహ్మద్, అనిత, బాలరాజు, దివ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## బిజినెస్

### అత్యంత ధనవంతుడిగా ఎలాన్ మస్క్.. 334.3 బిలియన్లకు పెరిగిన సంపద..!



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద పెరిగింది. 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో అత్యంత ధనవంతుడిగా రికార్డులకెక్కారు. టెస్లా షేర్లు పెరుగుదల నేపథ్యంలో ఆయన ఆదాయం మరింత పెరిగింది. ఫోర్బ్స్ ప్రకారం.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆయన విజయంతో మస్క్ షేర్లు పుంజుకున్నాయి. యూఎస్ ఎన్నికల తర్వాత టెస్లా షేర్లు ఏకంగా 40శాతం వరకు పెరిగాయి. కంపెనీ స్టాక్స్ శుకవారం 3.8శాతం లాభంతో 352.56 డాలర్ల వద్ద ముగిసింది. గత మూడేళ్లలో ఇంత స్థాయికి పెరగడం ఇదే తొలిసారి. స్టాక్స్ పెరుగుదల నేపథ్యంలో మస్క్ సంపద 7 బిలియన్లు పెరుగుదల నమోదైంది. కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌తో ఎలాన్ మస్క్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు మద్దతుగా ఎలాన్ మస్క్ ప్రచారం నిర్వహించారు. ఆయనకు 100 మిలియన్ డాలర్స్‌ని విరాళంగా అందించారు. అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక ట్రంప్.. మస్క్‌ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ చీఫ్‌గా నియమించారు. భారతీయ వ్యాపారవేత్త వివేక్ రామస్వామితో కలిసి ఈ హోదాలో పని చేయనున్నారు. ప్రస్తుతం ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో 235.3 బిలియన్లతో ఒరాకిల్ చైర్మన్ లారీ ఎల్లిసన్ రెండోస్థానంలో ఉన్నారు. ఎల్లిసన్ కంటే 80 బిలియన్ల సంపదతో కుబేరుల జాబితాలో మస్క్ నెంబర్ వన్‌గా నిలిచారు. మస్క్ సంపదలో ఎక్కువ సంపద టెస్లా నుంచే వస్తున్నది. అయితే, చారిత్రాత్మకంగా ఆదాయం పెరిగినా.. టెస్లా షేర్లు 2021 చివరి మాసం తర్వాత ఆల్‌టైమ్ హై నుంచి 14శాతం వరకు తగ్గాయి

# బీఎండబ్ల్యూ సెడాన్ కారు ఎం5 ఆవిష్కరణ.. రూ.1.99 కోట్లకు లభ్యం..!

జర్మనీ లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ ఇండియా దేశీయ మార్కెట్లోకి స్పోర్ట్స్ సెడాన్ కారు ఎం5 కారును ఆవిష్కరించింది. 2025-బీఎండబ్ల్యూ ఎం5 (2025- కారు ధర రూ.1.99 కోట్ల (ఎక్స్ షోరూమ్) కు లభిస్తుంది. అయితే భారత్ మార్కెట్లో 'కంప్లీట్‌లీ బిల్ట్ అప్ యూనిట్ (సీబీయూ)గా వస్తున్నది. స్టాండర్డ్ 5 సిరీస్ కార్లలో 2025 బీఎండబ్ల్యూ ఎం5 అత్యంత దూకుడుగా ఉంటుంది. ఫ్రంట్‌లో లిప్ స్పాయిలర్‌తోపాటు బంపర్లు సమర్థవంతంగా రూపొందించారు. బీఎండబ్ల్యూ ఎం5 కారుకు ఫ్రంట్‌లో 20-అంగుళాల వీల్స్, రేర్‌లో 21-అంగుళాల వీల్స్ రాప్డ్ విత్ హై పెర్ఫార్మెన్స్ టైర్స్ ఉంటాయి. 2025 బీఎండబ్ల్యూ ఎం5 కారు 8-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో 4.4 లీటర్ల ట్విన్ టర్బో వీ8 ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ ప్రస్తుతం విద్యుద్దీకరించారు. బీఎండబ్ల్యూ ఎక్స్‌ఎం కారు నుంచి హైబ్రీడ్ సెటప్ తీసుకుని ఎం5 కారులో అమర్చారు. ఎం5 కారు వీ8 ఇంజిన్ గరిష్టంగా 577 బీహెచ్పీ విద్యుత్ వెలువరిస్తుంది. ఎలక్ట్రిక్ మోటార్ 773 బీహెచ్పీ పవర్ వెలువరిస్తుంది. హైబ్రీడ్ పవర్ ట్రైన్



717 బీహెచ్పీ విద్యుత్, 1001 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. కేవలం 3.5 సెకన్లలో 100 కి.మీ వేగంతో దూసుకెళ్తుంది. గరిష్టంగా గంటకు 250 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. పూర్తిగా ఎలక్ట్రిక్ మోటార్ 18.6 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ తో పని చేస్తుంది. 7.4 కిలోవాట్ల చార్జర్ తో బ్యాటరీ చార్జింగ్ చేస్తారు. ఎలక్ట్రిక్ వేరియంట్ గంటకు గరిష్టంగా 140 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఎం5 కారు మల్టీ ఫంక్షనల్ సీట్లు, కొత్తగా రీ డిజైన్ చేసిన ఎం లెదర్ స్టీరింగ్ వీల్, హై ఎండ్ బోయర్స్ అండ్ విల్కిన్స్ డైమండ్ సరౌండ్ సౌండ్ సిస్టమ్ ఉంటాయి. కర్వ్ టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్ మెంట్ డిస్‌ప్లే విత్ బీఎండబ్ల్యూ ఆపరేటింగ్ సిస్టమ్ 8.5 పవర్, క్విక్ సెలెక్ట్ నేవీగేషన్, ఎం లాప్ టైమర్, ఆప్టిమల్ పవర్ డెలివరీ కోసం బూస్ట్ కంట్రోల్ వంటి ట్రాక్ రెడీ వంటి ఫీచర్లు ఉంటాయి. సేఫ్టీ కోసం పార్కింగ్ అసిస్టెంట్ ప్లస్, సరౌండ్ వ్యూ కెమెరా అండ్ రివర్సింగ్ అసిస్టెంట్, పార్కింగ్ అసిస్టెంట్ ప్లస్, రివర్సింగ్ అసిస్టెంట్, ఎయిర్ బ్యాగ్స్, ఏబీఎస్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్స్ మౌంట్స్, ఆప్షనల్ డ్రైవింగ్ అసిస్టెంట్ ప్రొఫెషనల్ ద్వారా ఎన్‌హాన్స్‌డ్ సెమీ అటానమస్ డ్రైవింగ్, యాక్టివ్ క్రూయిజ్ కంట్రోల్, స్టీరింగ్ అండ్ లేన్ కంట్రోల్ అసిస్టెంట్, క్రాస్ ట్రాఫిక్ వార్నింగ్ వంటి ఫీచర్లు ఉంటాయి.

# విద్యార్థులకు ఇండిగో ఆఫర్

ఇండిగో.. విద్యార్థులకు ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. విమాన టికెట్‌పై 6 శాతం రాయితీతోపాటు 10 కిలోల అదనపు లగేజీకి అవకాశం ఇచ్చింది. కంపెనీ వెబ్‌సైట్, యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్నవారికే ఆఫర్. విద్యార్థుల అకాడమి ఏడాదికి సంబంధించిన బుక్స్ అధికంగా ఉంటాయని, ఈ నేపథ్యంలో 10 కిలోల లగేజీ తీసుకుపోవడానికి అనుమతినిచ్చినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రత్యేక ఆఫర్ హైదరాబాద్‌తోపాటు గోవా, ముంబై, ఢిల్లీ, బెంగళూరుతోపాటు 80 రూట్లలో నుంచి నడిచే విమాన సర్వీసుల్లో అందుబాటులో ఉంటాయి. 12 ఏండ్లకు పైబడి స్కూల్/యూనివర్సిటీకి సంబంధించిన ఐడీ కార్డు ఉన్నవారికే ఈ ఆఫర్.




# జైస్వాల్ వరల్డ్ రికార్డ్!

పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటుతో తడబడినా, రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా సత్తాచాటుతోంది. రెండో రోజు ఆట ముగిసేసరికి టీమిండియా సెకండ్ ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వీ జైస్వాల్ (90 బ్యాటింగ్‌బీ 193 బంతుల్లో, 7 ఫోర్లు, 2 సిక్సర్లు), కేఎల్ రాహుల్ (62 బ్యాటింగ్‌బీ 153 బంతుల్లో, 4 ఫోర్లు).. ఆసీస్ బౌలర్లను నిస్సహాయులుగా చేస్తూ స్కోరుబోర్డును నడిపించారు. ఆటలో రెండు సిక్సర్లు బాదిన యశస్వీ జైస్వాల్ అరుదైన ఘనత సాధించాడు. టెస్టు ఫార్మాట్‌లో ఓ క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా న్యూజిలాండ్ దిగ్గజ క్రికెటర్ బ్రెండన్ మెక్‌కలమ్ సరసన నిలిచాడు. 2014లో మెక్‌కలమ్ 33 సిక్సర్లు సాధించగా, ఈ ఏడాది అదే ఘనతను జైస్వాల్ అందుకున్నాడు. ఈ జాబితాలో మెక్‌కలమ్, జైస్వాల్ తర్వాతి స్థానాల్లో బెన్ స్టోక్స్ (26 సిక్సర్లు-2022), ఆడమ్ గిల్‌క్రిస్ట్ (22 సిక్సర్లు-2005), వీరేంద్ర సెహ్వాగ్ (22 సిక్సర్లు- 2008) ఉన్నారు. కాగా, ఓవర్‌నైట్ స్కోరు 67/7తో రెండో



రోజు ఆటను ఆరంభించిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 51.2 ఓవర్లలో 104 పరుగులకే కుప్పకూలింది. జస్‌ప్రీత్ బుమ్రా (5/30) అయిదు వికెట్లతో విజృంభించాడు. హర్షిత్ రాణా (3/48) మూడు, మహ్మద్ సిరాజ్ (2/20) రెండు వికెట్లు పడగొట్టారు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో మిచెల్ స్టార్క్ (26బీ 112 బంతుల్లో, 2 ఫోర్లు) టాప్ స్కోరర్. స్టార్క్ మినహా అలెక్స్ కేరీ (21బీ 31 బంతుల్లో, 3 ఫోర్లు), ట్రావిస్ హెడ్ (11బీ 13 బంతుల్లో, 2 ఫోర్లు), మెక్‌స్వీని (10బీ 13 బంతుల్లో, 2 ఫోర్లు) మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాకు 46 పరుగులు ఆధిక్యం లభించింది. హేజిల్‌వుడ్ (7 నాటౌట్‌బీ 31 బంతుల్లో, 1 ఫోర్)తో కలిసి స్టార్క్ 25 పరుగులు భాగస్వామ్యం నెలకొల్పాడు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో ఆఖరి వికెట్‌కు నమోదైన ఈ భాగస్వామ్యమే అత్యుత్తమం. అంతకుముంటు టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 49.4 ఓవర్లలో 150 పరుగులకు ఆలౌటైంది. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (41బీ 59 బంతుల్లో, 6 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. రిషభ్ పంత్ (37బీ 78 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్), కేఎల్ రాహుల్ (26బీ 74 బంతుల్లో, 3 ఫోర్లు) కీలక పరుగులు చేశారు. జోస్ హేజిల్‌వుడ్ నాలుగు వికెట్లు, మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్, మిచెల్ మార్ష్ తలో రెండు వికెట్లు తీశారు.

# భారీ స్కోర్ దిశగా భారత్!

ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా పట్టు బిగించింది. 46 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ నిలకడగా ఆడుతూ భారీ స్కోర్ దిశగా సాగుతోంది. భారత ఓపెనర్లు యశస్వి జైస్వాల్(193 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 90 బ్యాటింగ్), కేఎల్ రాహుల్(153 బంతుల్లో 4 ఫోర్లతో 62 బ్యాటింగ్) అసాధారణ బ్యాటింగ్‌తో చెలరేగారు. దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. 20 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత ఓపెనర్లు ఆసీస్ గడ్డపై 100 ప్లస్ రన్స్ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. భారత బ్యాటర్ల సాధికారిక బ్యాటింగ్‌తో ఆసీస్ బౌలర్లు తేలిపోయారు.



పిచ్ కూడా మారడంతో ఆసీస్ బౌలర్లకు కష్టమైంది. ఓపికగా ఆడిన భారత ఓపెనర్లు ఎలాంటి తప్పిదం చేయకుండా పరుగులు రాబట్టారు. సమన్వయంతో బ్యాటింగ్ చేసి ఆసీస్ బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. ఈ ఓపెనింగ్ జోడీని విడదీసేందుకు ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ శతవిధాల ప్రయత్నించాడు. జట్టులో ఉన్న బౌలింగ్ ఆప్షన్స్ అన్నింటిని ఉపయోగించినా ఫలితం దక్కలేదు. చివరకు మార్నస్ లబుషేన్, ట్రావిస్ హెడ్‌తో కూడా బౌలింగ్ చేయించాడు. ప్రస్తుతం భారత్ ఆధిక్యం 218 పరుగులకు చేరింది. మూడో రోజు ఆటలో టీమిండియా రెండు సెషన్లు ఆడినా.. ఆసీస్ ముందు భారీ లక్ష్యం నమోదవుతోంది. అంతకుముందు 67/7 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 51.2 ఓవర్లలో 104 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ బ్యాటర్లు మిచెల్ స్టార్క్(112 బంతుల్లో 2 ఫోర్లతో 26), అలెక్స్ క్యారీ(31 బంతుల్లో 3 ఫోర్లతో 21) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రెండో రోజు వేసిన ఫస్ట్ ఓవర్‌లోనే బుమ్రా.. అలెక్స్ క్యారీని పెవిలియన్ చేర్చి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు.

## స్పోర్ట్స్

### టీ20ల్లో 'హ్యాట్రిక్ సెంచరీ'..

#### చరిత్ర సృష్టించిన తెలుగు క్రికెటర్




పొట్టి క్రికెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్న తెలుగు కుర్రాడు తిలక్ వర్మ మరో రికార్డు నెలకొల్పాడు. ఆకాశమే హద్దుగా ఆడుతున్న ఈ చిచ్చరపిడుగు టీ20ల్లో హ్యాట్రిక్ సెంచరీలతో రికార్డుల వీరుడిగా అవతరించాడు. దక్షిణాఫ్రికా గడ్డపై వరుసగా రెండు మ్యాచుల్లో శతకంతో రెచ్చిపోయిన తిలక్.. స్వదేశంలోనూ జోరు చూపిస్తూ వంద కొట్టేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో పసికూన మేఘాలయా బౌలర్లను ఉతికేసిన ఈ తెలుగు కుర్రాడు హ్యాట్రిక్ సెంచరీ నమోదు చేశాడు. శనివారం జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ తరఫున బరిలోకి దిగిన ఈ లెఫ్ట్ హ్యాండర్ తన విధ్వంసక ఇన్నింగ్స్‌తో 67 బంతుల్లోనే 151 పరుగులు బాదేశాడు.

**ఇవీ రికార్డులు**

పొట్టి ఫార్మాట్‌లో చెలరేగి ఆడే తిలక్ ఈ ఏడాది యమ స్పీడ్‌మీదున్నాడు. టీ20ల్లో వరుసగా మూడు సెంచరీలు బాదిన ఏకైక క్రికెటర్‌గా చరిత్రపుటల్లో నిలిచాడు. అంతేకాదు ప్రతిష్ఠాత్మక సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 150 పరుగులు చేసిన తొలి క్రికెటర్‌గా కొత్త రికార్డు లిఖించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 150కి పైగా స్కోర్ చేసిన రెండో భారత ఆటగాడిగా తిలక్ మరో రికార్డు సృష్టించాడు.




# పుష్ప-2 నుంచి మరో సాంగ్ నేడు విడుదల

మరికొన్ని రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలు విడుదల చేయగా.. రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతున్నాయి. ఇదిలావుంటే మూవీ నుంచి ఐటం సాంగ్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. కిస్సిక్ అంటూ ఈ సాంగ్ రాబోతుండగా.. సుకుమార్, అల్లు అర్జున్ కాంబోలో వచ్చిన ఆ అంటే అమలాపురం, రింగ రింగా, ఊ అంటావా మావ సాంగ్‌లను మించి ఈ పాట ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఈ పాటకు సంబంధించిన ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. ఫుల్ సాంగ్‌ను నవంబర్ 24న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది.



# రచ్చ లేపుతున్న రన్ రాజా రన్ బ్యూటీ.

శర్వానంద్ కెరీర్ లో వన్ ఆఫ్ ది బెస్ట్ మూవీ అంటే.. చెప్పే సినిమా రన్ రాజా రన్ సినిమా ఒకటి. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో శర్వానంద్ తో కలిసి నటించిన హీరోయిన్ గుర్తుందా.? ఆ చిన్నదాని పేరు సీరత్ కపూర్. రన్ రాజా రన్ సినిమాతోనే ఈ ముద్దుగుమ్మ హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఆ తర్వాత 2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. కానీ ఆ సక్సెస్ అందుకోలేకపోయిందిఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. అయితే ఈ సినిమాలన్ని బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ కాగా.. ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది.అయితే ఆ తర్వాత మరో సినిమాలో కనిపించలేదు. ఆమె చివరిసారిగా మా వింత గాథ వినుమా సినిమాలో నటించింది. ఇక ఇటీవల హిందీలో మారిచ్ అనే క్రైం థ్రిల్లర్ లో నటించింది. కానీ అక్కడ బాగానే క్లిక్ అయ్యింది ఈ భామ. నటిగానే కాదు బాలీవుడ్ లో డాన్స్ కొరియోగ్రాఫర్ గానూ రాణిస్తుంది. సీరత్ మంచి డాన్సర్ కూడా.. సీరత్ తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ అమ్మడు తెలుగులో కనిపించకపోవడంతో ఫ్యాన్స్ కాస్త నిరాశపడుతున్నారు. కానీ సోషల్ మీడియాలో ఈ అమ్మడు చేసే రచ్చ అంత ఇంత కాదు.


# అతను పక్కనుంటే ప్రపంచాన్ని గెలుస్తా

తమన్నా పీకలలోతు ప్రేమలో ఉన్నారు. బాలీవుడ్ నటుడు విజయ్‌వర్మతో ఆమె గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఆమె అధికారికంగా కూడా ధృవీకరించారు. కానీ.. పెళ్లి గురించి మాత్రం ఇప్పటివరకూ స్పందన లేదు. ఇదిలావుంటే.. ఈ జంట వచ్చే ఏడాది వివాహం చేసుకోనున్నారనేది బాలీవుడ్ న్యూస్. సాధారణంగా కొత్తగా పెళ్లాడిన బాలీవుడ్ ప్రేమజంటలు ముంబైలోని బాంద్రా సీ ఫేసింగ్ అపార్ట్‌మెంట్లు కొంటూ ఉంటారు. తమన్నా, విజయ్‌వర్మలు కూడా బాంద్రాలో సౌకర్యవంతమైన అపార్ట్‌మెంట్స్ కోసం సెర్చింగ్‌లో ఉన్నారనేది బీటౌన్ టాక్. ఇటీవల తన ప్రేమ వ్యవహారం గురించి తమన్నా మాట్లాడుతూ 'విజయ్ రాకతో నా లైఫ్ మారిపోయింది. తను పక్కనుంటే ప్రపంచాన్ని సైతం గెలవగలను అనిపిస్తుంది. తన నిజాయితీ అంటే నాకిష్టం..' అంటూ చెప్పుకొచ్చింది తమన్నా. మరి వచ్చే ఏడాది పెళ్లంటూ వస్తున్న వార్తలపై ఈ జంట ఎలా స్పందిస్తారో చూడాలి.



# వారి ప్రేమకు వారధి నేనే

ఆయన మాట్లాడుతూ 'శోభితా అద్భుతమైన నటి. ఓ సినిమాలో ఆమె యాక్టింగ్ బాగా నచ్చింది. దాంతో వెంటనే ఫోన్ చేసి అభినందించా. ఆ తర్వాత తను హైదరాబాద్‌కు వచ్చినప్పుడు ఇంటికి రమ్మని ఆహ్వానించాను. మా ఇద్దరి మధ్య సినిమాలతో పాటు జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలు చర్చకు వచ్చాయి. ఆ సమయంలో చైతన్య అక్కడకు వచ్చాడు. అప్పుడే వారిద్దరికి తొలి పరిచయం ఏర్పడింది. ఓరకంగా నావల్లే వాళ్లిద్దరూ కలిసారనుకుంటున్నా (నవ్వుతూ)' అన్నారు నాగార్జున. ఇదిలా వుండగా పెళ్లి కోసం అక్కినేని ఫ్యామిలీ ఇప్పటి నుంచే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని సమాచారం. సినీ తారలు నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల డిసెంబర్ 4న పెళ్లిపీటలెక్కబోతున్న విషయం తెలిసిందే. అన్నపూర్ణ స్టూడియో వేదికగా ఈ జంట వివాహబంధంలోకి అడుగుపెట్టబోతున్నారు. తాజాగా ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తనయుడు నాగచైతన్య-శోభితా ధూళిపాళ్ల ప్రేమాయణం గురించి ఆసక్తికరమై విషయాలను వెల్లడించారు అగ్ర నటుడు నాగార్జున. వారి ప్రేమకు తాను వారధిగా వ్యవహరించానని సరదాగా చెప్పుకొచ్చారు. శోభితా అద్భుతమైన నటి అని, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు అంటే ఎంతో గౌరవమని కాబోయే కోడలిని మెచ్చుకున్నారు నాగార్జున.





# 'విరుపాక్ష' దర్శకుడితో కొత్త సినిమా ప్రారంభించిన నాగ చైతన్య

స్టార్ హీరో అక్కినేని నాగచైతన్య కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు. సాయి ధరమ్ తేజ్‌కి విరుపాక్ష లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు కార్తీక్ వర్మ దర్శకత్వంలో చైతూ సినిమా చేయబోతున్నాడు. నేడు నాగ చైతన్య పుట్టినరోజు కానుకగా ఈ ప్రాజెక్ట్‌ను ఆఫీషియల్‌గా అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ సందర్భంగా ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. ఎన్‌సీ24 అనే వర్కింగ్ టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో కథానాయికగా పూజా హెగ్డేను తీసుకోబోతున్నారని టాక్ నడుస్తుంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లపై బోగవల్లి ప్రసాద్‌తో పాటు సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.మరోవైపు గతేడాది కస్టడీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చైతూ భారీ డిజాస్టర్‌ను అందుకున్నాడు. ఇక ప్రస్తుతం అతడి ఆశలన్ని తండేల్ చిత్రంపైనే ఉన్నాయి. కార్తికేయ 2 ఫేం చందూ మొండేటి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తుండగా.. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**